


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 15 వెల : 4 శుక్రవారం 27 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్

# భారత ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి కన్నుమూత

**డిసెంబర్ -26(న్యూస్ 9):** భారతదేశం ఆర్థిక రంగంలో ఉన్న గొప్ప నాయకుడిని కోల్పోయింది. భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో 92 ఏళ్ల వయస్సులో తుదిశ్వాస విడిచారు. ఆయన ఆరోగ్యం గత కొంతకాలంగా క్షీణించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భారతదేశ ఆర్థిక ప్రగతికి నాంది పలికిన ఈ మహనీయుడు తన వినయశీల స్వభావం, సద్వివేకంతో దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

డా. మన్మోహన్ సింగ్ (1932 సెప్టెంబరు 26 – 2024 డిసెంబరు 26) భారత దేశ మాజీ ప్రధాన మంత్రి. భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడైన మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా 2004 మే 22న బాధ్యతలు స్వీకరించారు. అనేక అర్హతలు కల ఆయన 1991లో ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణ ల వలన భారతదేశ చరిత్రలో ముఖ్యుడిగా భావించబడ్డాడు.

1932 సెప్టెంబరు 26న పంజాబ్ (ఇప్పటి చక్వాల్ , పాకిస్తాన్) లో ఒక కోహ్లీ కుటుంబములో జన్మించారు. 14వ, ప్రస్తుత ప్రధానమంత్రి. 1958 లో గురుషరణ్ కౌర్తో వివాహమాడిన డా.సింహకు ముగ్గురు కుమార్తెలు. వీరు ముగ్గురూ మతాంతర వివాహాలు చేసుకోవడం విశేషం.ఆయన పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి 1952లో అర్థశాస్త్రములో బ్యాచిలర్స్ డిగ్రీ, 1954లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసాడు. ఆ తరువాత

1957లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయము లో బ్యాచిలర్స్,

1962లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయము నుండి డాక్టరేట్ పూర్తి చేశారు.

1957–59 : సీనియర్ లెక్చరర్, ఆర్థికశాస్త్రం.

1959–63 : రీడర్, ఆర్థికశాస్త్రం.

1963–65 : ప్రొఫెసర్, ఆర్థికశాస్త్రం, పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీగఢ్.

1969–71 : ప్రొఫెసర్, ఇంటర్నేషనల్ ట్రేడ్, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఢిల్లీ విశ్వవిద్యాలయం.

1976 : గౌరవ ప్రొఫెసర్, జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఢిల్లీ విశ్వవిద్యాలయం.

మన్మోహన్ సింగ్ 1991 అక్టోబరు 1 నుండి 2019 జూన్ 14 వరకు ఐదు పర్యాయాలు అస్సాం నుండి రాజ్యసభ సభ్యునిగా, ఆ తర్వాత ఆయన 2019 ఆగస్టు 20 నుండి 2024 ఏప్రిల్ 3 వరకు రాజస్థాన్ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యునిగా




పనిచేశాడు.

1971–72: ఆర్థిక సలహాదారు, విదేశీ వాణిజ్య మంత్రాలయం.

1972–76: ప్రధాన విత్త సలహాదారుడు, ఆర్థిక మంత్రిత్వ శాఖ.

1976–80: భారత రిజర్వు బ్యాంకు డైరెక్టర్. డైరెక్టర్, భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు. ఆసియాభివృద్ధి బ్యాంకుకు భారత్ తరఫున ప్రత్యామ్నాయ గవర్నరు.బర్డ్, ప్రత్యామ్నాయ గవర్నరు.

1976 నవంబరు – 1980 ఏప్రిల్: కార్యదర్శి, భారత ఆర్థిక శాఖ.సభ్యుడు, ఆర్థిక శాఖ, అణుశక్తి కమిషను, అంతరిక్ష కమిషను.

1980 ఏప్రిల్ – 1982 సెప్టెంబరు 15 : ప్లానింగ్ కమిషన్ సభ్యుడు–కార్యదర్శి

1980–83: ఛైర్మన్, భారత్–జపాన్ జాయింట్ స్టడీ కమిటీ యొక్క భారత కమిటీ.

1982 సెప్టెంబరు 16 – 1985 జనవరి 14 : రిజర్వ్ బ్యాంకు గవర్నరు.

1982–85: ఐ.ఎమ్.ఎఫ్. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ లో భారత్ తరఫున ప్రత్యామ్నాయ గవర్నరు.

1983–84: సభ్యుడు, ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారుల కౌన్సిల్.

1985: అధ్యక్షుడు, ఇండియన్ ఎకనమిక్ అసోసియేషన్.

1985 జనవరి 15 – 1987 జూలై 31 : డిప్యూటి ఛైర్మన్, ప్లానింగ్ కమిషన్

1987 ఆగస్టు 1 – నవంబరు 10, 19! 90: సెక్రటరి జనరల్, కమీషనర్, సౌత్ కమిషన్, జెనీవా.

1990 డిసెంబరు 10 – 1991 మార్చి 14 : ప్రధానమంత్రి సలహాదారుడు, ఆర్థిక విషయాలు.

1991 మార్చి 15 – 1991 జూన్ 20 : యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ (%ఖ+జ%) ఛైర్మన్.

1991 జూన్ 21 – 1996 మే 15 : కేంద్ర ఆర్థిక మంత్రి.

1991 అక్టోబరు: అస్సాం నుండి కాంగ్రెస్ టికెట్ మీద రాజ్యసభ సభ్యుడిగా గెలుపు.

1995 జూన్: రాజ్యసభ సభ్యుడిగా తిరిగి ఎన్నిక.

1996 ఆతరువాత : సభ్యుడు, కాన్సులేటివ్ కమిటీ, ఆర్థిక మంత్రిత్వ శాఖ.

1996 ఆగస్టు 1 – 1997 డిసెంబరు 4 : ఛైర్మన్, వ్యాపారరంగ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ.

1998 మార్చి 21 ఆతరువాత : రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు.

1998 జూన్ 5 ఆతరువాత : సభ్యుడు, ఆర్థికంపై కమిటీ.

1998 ఆగస్టు 13 ఆతరువాత : సభ్యుడు, కమిటీ ఆన్ రూల్స్.

1998 ఆగస్టు–2001 : సభ్యుడు, కమిటీ ఆఫ్ ప్రివిలైజెస్.

2000 ఆ తరువాత : సభ్యుడు, ఎక్జిక్యూటివ్ కమిటీ, ఇండియన్ పార్లమెంటరీ గ్రూప్.

2001 జూన్: రాజ్యసభకు తిరిగి ఎన్నిక.

2001 ఆగస్టు తరువాత : సభ్యుడు, జనరల్ పర్పస్ కమిటీ.

ఇండియాస్ ఎక్స్‌పోర్ట్ ట్రెండ్స్ అండ్ ప్రాస్పెక్ట్స్ ఫార్ సెల్ఫ్–సస్టైన్డ్ గ్రోత్ : క్లారెండోన్ ప్రెస్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, 1964.

అనేక ఆర్థిక జర్నల్స్ కొరకు అనేకానేక ఆర్టికల్స్.

ఆడమ్ స్మిత్ ప్రైజ్, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం – 1956

పద్మవిభూషణ్ – 1987

యూరో మనీ అవార్డు, 1993 ఉత్తమ ఆర్థికమంత్రి.

ఏషియా మనీ అవార్డు, ఆసియా కొరకు ఉత్తమ ఆర్థిక మంత్రి – 1993, 1994

ఇందిరా గాంధీ బహుమతి –2017

1966 : ఆర్థిక వ్యవహారాల ఆఫీసరు.

1966–69 : యు.ఎన్.సి.టి.ఏ.డి. (%ఖచీజ–ూాణ%), ఛీఫ్, ఫైనాన్సింగ్ ఫర్ ట్రేడ్ సెక్షన్.

1972–74 : ఐ.ఎమ్.ఎఫ్. ఇంటర్నేషనల్ మానిటరీ ఫోరమ్ కొరకు, భారత తరఫున డిప్యూటీ.

1977–79 : ఎయిడ్–ఇండియా కన్సార్టియమ్ మీటింగుల కొరకు భారత రాయబారి.

1980–82 : ఇండో–సోవియట్ జాయింట్ ప్లానింగ్ గ్రూప్ మీటింగ్

1982 : ఇండో–సోవియట్ మానిటరింగ్ గ్రూప్ మీటింగ్

1993 : సైప్రస్ లో జరిగిన కామన్వెల్తు హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ మీటింగ్, హ్యూమన్ రైట్స్ వర్ల్డ్ కాన్ఫరెన్సు, వియన్నా.

జిమ్‌ఖానా క్లబ్, న్యూఢిల్లీ శాశ్వత సభ్యుడు.

ఇండియా ఇంటర్నేషనల్ సెంటరు న్యూఢిల్లీ, శాశ్వత సభ్యుడు.

2019లో మన్మోహన్ సింగ్ జీవితం ఆధారంగా విజయ్ గుట్టే దర్శకత్వంలో అనుపమ్ ఖేర్ టైటిల్ పాత్ర పోషించిన ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ అనే బాలీవుడ్ చిత్రం రూపొందించబడింది. దీనికి మయాంక్ తివారీ కథ అందించాడు.కాగా, ఈ చిత్రం సంజయ్ బారు రాసిన పుస్తకం ఆధారంగా చిత్రీకరించబడింది.

ప్రధాన మంత్రి, ఇది ఎబిపి న్యూస్ ఛానల్ లో ప్రసారమైన 2013 భారతీయ డాక్యుమెంటరీ టెలివిజన్ సిరీస్, "స్టోరీ ఆఫ్ సోనియా గాంధీ అండ్ యుపిఎ–1 గవర్నమెంట్", "స్కామ్స్ ఇన్ యుపిఎ గవర్నమెంట్ అండ్ యాంటీ కరప్షన్ మూమెంట్" ఎపిసోడ్లలో మన్మోహన్ సింగ్ పదవీకాలం ఉంది.

92 ఏళ్ల మన్మోహన్ సింగ్ 2024 డిసెంబరు 26న తీవ్ర అస్వస్థతకు గురై ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు.

"మంచి నాయకుడు మాత్రమే కాదు, గొప్ప మనిషి కూడా" అనే పేరు ఆయనకు సరైన ప్రాశస్త్యం."

## శ్రీశైలంలో మహాశివరాత్రి

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు షురూ..!



**హైదరాబాద్** :మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకూ జరుగుతాయి. 11 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల కోసం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా భక్తులు సేద తీరడానికి పలు చోట్ల చలువ పందిళ్లు వేస్తున్నారు. సంప్రదాయ బద్ధంగా పూజాధికాలు జరిపి గురువారం ఈ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం నర్సింహారెడ్డి, పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఆలయ మాడ వీధులు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఉద్యానవనాలు, దేవస్థాన సత్ర ప్రాంగణాలు, ఆరు బయలు ప్రదేశాలు మొదలైన చోట్ల ఈ చలువ పందిళ్లు వేస్తున్నారు.ఈ సందర్భంగా ఈఓ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వీలైనన్ని ఎక్కువ ప్రదేశాల్లో చలువ పందిళ్లు వేయాలని సూచించారు. అన్ని చోట్ల కూడా తగినంత విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మంచినీటి వసతి కూడా ఉండాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19న ప్రారంభం అవుతున్నా భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. కనుక బ్రహ్మోత్సవ ఏర్పాట్లన్నీ ఫిబ్రవరి మొదటి వారంలోపే పూర్తి కావాలని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఇంత నిర్లక్ష్యమా..?

## ఇంకా విడుదల కాని టెట్ హాల్ టికెట్స్..!

**హైదరాబాద్** : ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) 2024కు సంబంధించి ఇంకా హాల్ టికెట్స్ విడుదల కాలేదు. షెడ్యూల్ ప్రకారం గురువారం(డిసెంబర్ 26) టెట్ హాల్ టికెట్స్ విడుదల చేయాలి. ఇప్పటికే ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల అయింది. జనవరి 2వ తేదీ నుంచి టెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అంటే ఎగ్జామ్స్‌కు వారం రోజుల వ్యవధి మాత్రమే ఉంది. కాబట్టి వారం రోజుల ముందే హాల్ టికెట్స్ విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో టెట్ హాల్ టికెట్స్ కోసం అభ్యర్థులు గురువారం ఉదయం నుంచి ఎదురు చూస్తున్నారు. రాత్రి 7:30 దాటినా కూడా హాల్ టికెట్స్ విడుదల చేయకపోవడంతో విద్యాశాఖపై టెట్ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరి ఎందుకీ ఆగ్రహం..!టెట్ అభ్యర్థుల్లో ఎందుకు ఆగ్రహం వ్యక్తం



అవుతుందంటే.. గత అనుభావాలు, పరిణామాలు దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులపై మండిపడుతున్నారు. తాము ఆప్షన్ ఇచ్చిన ప్రకారం కాకుండా ఎక్కడో పరీక్షా కేంద్రాలు కేటాయించడమే. స్వస్థలాలను పరిగణనలోకి తీసుకోకుండా.. ఎక్కడో సుదూర ప్రాంతాల్లో సెంటర్లు కేటాయించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు అభ్యర్థులు పేర్కొన్నారు. వారం రోజుల ముందే తమ పరీక్ష కేంద్రం ఏదో తెలిస్తే.. తగు జాగ్రత్తలు తీసుకుంటామని, మానసికంగా సిద్ధమై పరీక్షలకు ప్రిపేరవుతామని వాపోతున్నారు. తమ జిల్లాలో కాకుండా ఇతర జిల్లాలో సెంటర్లు కేటాయిస్తే.. అక్కడ ఉండేందుకు ఏర్పాట్లు కూడా చేసుకోవాల్సిన అవసరం ఉందని బాధిత అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి.. వీలైనంత త్వరగా హాల్ టికెట్లు విడుదల చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఖమ్మంలో ఈ నెల 27,28,29. సియం కప్



**ఖమ్మం:** ఖమ్మంలో ఈ నెల 27,28,29. సియం కప్ రాష్ట్ర స్థాయిలో జరుగు వాలిబాల్ క్రీడా పోటీల్లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి విజేతలైన వారు పాల్గొనే జట్టుకు అభినందనలు తెలియజేస్తున్న టిబిఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జాతీయ వాలిబాల్ క్రీడాకారుడు మార్కాల యాదిరెడ్డి,గడ్డం కేశవమూర్తి విజయకుమార్, కొత్తగట్టు సుధాకర్,పీసు రాజిరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.ఈ సందర్బముగ తెలంగాణ బ్యాడ్‌మెంటన్ సంఘం అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మన వరంగల్ జిల్లా వాలిబాల్ క్రీడారులు జాతీయ, అంతర్‌జాతీయ స్థాయిలో ఆడి మంచి ప్రతిభను కనబరచి విజేతలుగా నిలచి పేరు తీసుకచ్చారు అని మీరు కూడా సియం కప్ క్రీడలో కూడా మ్నొదటి స్థానంలో విజేతలై రావాలని కోరారు. అంతర్ జాతీయ క్రీడాకారులు మార్కాల యాదిరెడ్డి గారి పర్యవేక్షణ లో మంచి తర్ఫీదు పొందారని మీరు ఖమ్మంలో జరుగు వాలిబాల్ రాష్ట్ర సియం కప్ విజేతలు గా రావాలని వారిని అభినంచారు. ఖమ్మం లో ఈ నెల 27,28,29. సియం కప్ రాష్ట్ర స్థాయిలో జరుగు వాలిబాల్ క్రీడా పోటీల్లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి విజేతలైన వారు పాల్గొనే జట్టుకు అభినందనలు తెలియజేస్తున్న టిబిఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జాతీయ వాలిబాల్ క్రీడాకారుడు మార్కాల యాదిరెడ్డి,గడ్డం కేశవమూర్తి విజయకుమార్, కొత్తగట్టు సుధాకర్,పీసు రాజిరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.ఈ సందర్బముగ తెలంగాణ బ్యాడ్‌మెంటన్ సంఘం అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మన వరంగల్ జిల్లా వాలిబాల్ క్రీడారులు జాతీయ,అంతర్‌జాతీయ స్థాయిలో ఆడి మంచి ప్రతిభను కనబరచి విజేతలుగా నిలచి పేరు తీసుకచ్చారు అని మీరు కూడా సియం కప్ క్రీడలో కూడా మ్నొదటి స్థానంలో విజేతలై రావాలని కోరారు. అంతర్ జాతీయ క్రీడాకారులు మార్కాల యాదిరెడ్డి గారి పర్యవేక్షణ లో మంచి తర్ఫీదు పొందారని మీరు ఖమ్మంలో జరుగు వాలిబాల్ రాష్ట్ర సియం కప్ విజేతలు గా రావాలని వారిని అభినంచారు.

## ప్రైవేట్ కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం – ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సందర్శణ**
**మిద్దెపాక రవీందర్, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు**

**వర్ధన్నపేట, డిసెంబర్ 26 (న్యూస్ 9)**ప్రైవేట్ కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇట్టి దుశ్చర్యపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విద్యాపాక రవీందర్ డిమాండ్ చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై నిర్మించిన డివైడర్ను ప్రైవేటు వ్యక్తుల కోసం అక్రమంగా తొలగించిన ప్రదేశాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దపాక రవీందర్ , రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు , టిఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరిపట్ల అంజయ్య, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ వివేకానంద, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి ఎల్లయ్య బృందం సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వర్ధన్నపేట నియోజకవర్గం లో నూతనంగా మున్సిపాలిటీ అయిన తర్వాత రహదారుల విస్తరణ సుందరీకరణలో భాగంగా సుమారు రెండు కోట్ల రూపాయలతో సెంటర్ లైటింగ్ డివైడర్లను సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. కొంతమంది వ్యాపారస్తుల అభివృద్ధి కోసం ప్రైవేట్ కట్టడాల కోసం జాతీయ రహదారిలో నిర్మించిన సుమారు 500 మీటర్ల 50 లక్షల విలువగల డివైడర్లను ఎలాంటి పర్మిషన్లు లేకుండా రాత్రికి రాత్రే తొలగించడం దారుణం అన్నారు. రోడ్డు వెడల్పు లో ఎంతోమంది పేద ప్రజల ఇళ్లను కూల్చివేసి అభివృద్ధికి సహకరించాలని కోరితే నేటికీ సొంత ఇల్లు లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. అలాంటి వారిని గ్రామ అభివృద్ధి కోసం ఇబ్బందులు ఒకవైపు పడతా ఉంటే మరోవైపు వ్యాపారస్తుల కట్టడాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నప్పటికీ అధికారులు చూస్తూ ఉండడం సరైన పద్ధతి కాదని వారన్నారు. ఇట్టి విషయంపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి డివైడర్ను ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని కోరుతామన్నారు.

## –ములుగు సిఐ వంగపెల్లి శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



**మంథని, పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -26 (న్యూస్ 9):**గురువారం రోజు వెరేరు లో ములుగు సిఐ గా పనిచేస్తున్న వంగపెల్లి శంకర్ తండ్రి వంగ పెల్లి మల్లయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తాం

**– రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -26( న్యూస్ 9):**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను త్వరలో పూర్తిస్థాయిలో అమలు చేస్తాం.ఇప్పటికే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేశాం ఇంకా కొన్ని త్వరలోనే అమలు చేస్తామన్నారు. రైతులకు ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేశామని, కౌలు రైతుల విషయంలో పంట వండించిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఆలోచించి రైతు బోనస్ అందించి నేరుగా వారి ఖాతాలో డబ్బు చేరే విధంగా ఏర్పాటు చేశాం లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నారు. పది సంవత్సరాలపాటు కౌలు రైతులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ కౌలు రైతుల గురించి గగ్గోలు పెడుతున్నారని భూమిలేని ప్రతి కౌలు రైతుకు వారు పండించిన పంటకు బోనస్ నేరుగా వారి అందించడంతో కౌలు రైతులకు మేలు జరిగిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి ఇద్దరు కలిసి సమావేశం ఏర్పాటు చేసి రైతుబంధు ఇంకా మెరుగైన రీతిలో అమలు చేయాలని ప్రణాళికలను రూపొందించారని త్వరలోనే రైతులకు రైతుబంధు అమలు చేస్తామన్నారు.
కొద్దిగా ఆలస్యమైన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## నేడు అయ్యప్ప స్వామికి మహా పుష్ప యాగం

**- ఆలయ కమిటీ చైర్మన్ వొద్నాల శ్రీనివాస్**





**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -26(న్యూస్ 9):**మంథని పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ సందర్భంగా స్వామివారికి శుక్రవారం మహా పుష్ప యాగాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వొద్నాల శ్రీనివాస్ గురువారం తెలిపారు. గోదావరి నది తీరంలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి చక్ర స్నానం అనంతరం ఆలయంలో మూలమూర్తికి మహా పుష్ప యాగం ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. వివిధ రకాల పుష్పాలతో మహా పుష్ప యాగంలో స్వామివారిని అభిషేకించనున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం ఒంటి గంటకు భక్తులకు ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే మంత్రి జనార్దన్ రెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -26 ( న్యూస్ 9 ):** మాజీ శాసన సభ్యులు మంత్రి జనార్దన్ రెడ్డి తండ్రి మంత్రి జంగిరెడ్డి ఇటీవల మరణించడంతో నాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మజీపేట మండలంలోని నేరెళ్లపల్లి గ్రామంలో మంత్రి జంగి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి మంత్రి జనార్దన్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.

## ఓపెన్ జాతీయ స్థాయి పోటీలల్లో ప్రతిభ కనబరచిన శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు



రావులపాలెం ఓపెన్ జాతీయ స్థాయి పోటీల్లో శ్రీ సరస్వతి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ. ఈనెల 22న కాకినాడలో విక్టరీ కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మూడోవ ఓపెన్ జాతీయ స్థాయి పోటీలలో రావులపాలెం మండలం పరిధిలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు బాలికల కటాస్ విభాగంలో ఎమ్. బిందు గోల్డ్ మెడల్, బాలుల విభాగంలో ఏ. జోగేష్ గోల్డ్, ఏ. తేజ సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ వీటి సంధ్యారాణి గురువారం నాడు తెలిపారు. విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ సత్య మహాలక్ష్మి, సీనియర్ మాస్టర్ ఈ సత్య శ్రీ, స్కూల్ సిబ్బంది గ్రామస్తులు తల్లిదండ్రులు తదితరులు అభినందించారు...

## మాటల ప్రభుత్వం కాదు – చేతల ప్రజా ప్రభుత్వం ఇది...

**అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం..**
**డిజిటల్ హెల్త్ కార్డు, రేషన్ కార్డుల పంపిణికి రంగం సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...**
**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**





**వర్ధన్నపేట, డిసెంబర్ 26 (న్యూస్ 9)**కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రకారమే, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామన్నారు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట ఎస్సీ కాలనీ నందు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణిత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలు చేస్తున్నామన్నారు.అనంతరం దేవన్నపేట జిల్లాపరిషత్ పాఠశాల నందు ఎస్డిఎఫ్ నిధుల నుంచి సుమారు 4లక్షల 60వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు దేవన్నపేట గ్రామంలో అనారోగ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) కి దరఖాస్తు చేసుకొగా వచ్చిన 6 మంది లబ్దిదారులకు సుమారు 2 లక్షల 13 వేల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు..అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందించామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారీకి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు.. అలానే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుగులోతు దివ్య రాణి నాయక్, డివిజన్ అధ్యక్షుడు అయ్యల రాంరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## సిసి రోడ్డు మరియు డ్రైనేజీ కి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట, డిసెంబర్ 26 (న్యూస్ 9)** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56 డివిజన్ లో స్మార్ట్ సిటీ 2కోట్ల 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానిజీ వాకడే తో కలిసి శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం స్మార్ట్ సిటీ 2కోట్ల 20 రూపాయల వ్యయంతో నిర్మించిన జవహర్ నగర్ నూతనంగా బ్రిడ్జి ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్.అనంతరం సాధారణ నిధుల 16 లక్షల రూపాయలతో సిసి రోడ్డు %d% సిసి డ్రైనేజీలు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు.యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లావుడ్య రవి నాయక్, హనుమకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొలె సాగర్ లను అంటే సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దు మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందించామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారీకి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు.. అలానే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్ల నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని 13 డివిజన్ల లో అధికార యంత్రాంగం తో కలిసి పర్యటించి మీ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్, జవహర్ నగర్ కాలనీ అధ్యక్షుడు సోమయ్య, మరియు డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వ తరపున గుర్తింపు కార్డులను ఇవ్వాలి

**● రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రేఖ బోయినపల్లి**

**మేడ్చల్ మల్కాజ్గిరి, కీసర, డిసెంబర్ 26:** తల్లిదండ్రుల తరువాత మనకు విద్యాబుద్ధులను నేర్పి సమాజంలో మనల్ని మంచి పౌరులు గా తీర్చిదిద్దటం లో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది..అలాంటి గురువులకు ఈ రోజుకి ప్రభుత్వ గుర్తింపు కార్డులు లేవు అన్ని రంగాల ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఉన్నట్టుగా,ఎంతో గౌరవప్రదమైన భాధ్యతాయుతమయిన వృత్తి లో ఉన్న టీచర్స్ కూడా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇస్తే బాగుంటుంది అని రేఖ బోయిలపల్లి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గురువారం రోజు రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రేఖ సౌజన్యంతో కీసర మండల ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులను అందజేశారు.త్వరలో తన సొంత నియోజక వర్గం అయిన తుంగతుర్తి లోని 9 మండలాలో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్స్ గా కొనసాగుతున్న వారందరికీ కూడా రేఖ ఫౌండేషన్ తరపున ఐడి కార్డులు అందచేయనున్నట్లు రేఖ తెలిపారు.ఈ సభకు చిరు సన్మానం చేసిన జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, ముఖ్య అతిథులు గా పాల్గొన్న పింగిలి శ్రీపాల్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగా మహేందర్ రెడ్డి, ఎంఎల్సీ అభ్యర్థి మోహన్ రెడ్డి, ఎక్స్ ఎంఎల్సీ మండల శాఖ అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ముఖ్య కార్యకర్తలు, సంఘ పట్టుకొమ్మలైన ప్రాథమిక సభ్యులు విద్యా సాగర్, ఎల్ ఫ్ ఎల్ హెచ్ఎం శ్రీనివాస్, మాజీ ఎల్ ఫ్ ఎల్ వెంకటేశం,

## ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం...

**ఆదిలాబాద్:** ఈరోజు ఆదిలాబాద్ జిల్లా " సిపిఐ" భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. సిపిఐ సీనియర్ నాయకులు కట్ట చంద్రమౌళి, కట్ట క్రిష్ణ స్వామి ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని పాత బస్టాండ్ ఎదురుగా సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథులు సిపిఐ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి జి . నారాయణ, జిల్లా ప్రస్తుత జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిల్కా దేవిదాస్, మెస్రం భాస్కర్ లు పాల్గొని అంబేద్కర్ చౌక్ నుండి పాత బస్టాండ్ వరకు చేపట్టిన ర్యాలీ లో పాల్గొన్నారు. సిపిఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి జి . నారాయణ ఎగురవేశారు. తదనంతరం సిపిఐ సీనియర్ నాయకులును శాలువాలతో సత్కరించుకొని శత జయంతి సభను ప్రారంభించుకున్నారు.జి . నారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించింది నాటి నుంచి నేటి వరకు నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని దున్నే వానికే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సిపిఐ కార్యకర్తలకు తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ 1925 స్థాపించబడి నేటి వరకు దోపిడీ దారులకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడుతున్న ఏకైక జెండా సిపిఐ జెండా అని కొనియాడారు, ఎన్నో త్యాగాలు చేసి నేటికీ పోరాటాలు చేస్తున్న చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ ఒక్కటే అన్నారు

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**కరీంనగర్, డిసెంబర్ 26:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సిఎం ప్రజా వ్యవహారాలు చూసే వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని మార్కెట్ రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డికి భగవంతుడు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు దన్న సింగ్,ఎండి తాజ్‌ఉద్దీన్,ఎండి చాంద్,జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి,మూల జైపాల్,మీరాజ్, శేహెన్నషబానా మహమ్మద్,

## ఇందిరమ్మ రాజ్యమంటే.. ఇళ్లల్లోకి పోలీసులు దొంగల్లా చొరబడి అరెస్టులు చేయడమా..? : పల్లె రవికుమార్ గౌడ్



**హైదరాబాద్ :** విద్యార్థి ఉద్యమ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ప్రజల కోసం పనిచేసే వారి ఇళ్లల్లోకి పోలీసులే దొంగల్లా చొరబడి అరెస్టులు చేయడమా? అని ఆయన ప్రశ్నించారు. సమయం, సందర్భం లేకుండా.. ఎప్పుడంటే ఎప్పుడు అరెస్టులు చేయడం ఏంటని నిలదీశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం నిజాయితీ, నిబద్ధతతో కొట్లాడినవాడు. బహుజనుల అభ్యున్నతి కోసం ఆరాటపడే యోధుడు అని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సబ్బండ వర్గాలకు చేసిన వంచనను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం ఏంటి? అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పల్లె రవి కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రజా పాలనలో అర్ధరాత్రి అరెస్టులు ఏంటి..? కాంగ్రెస్ ప్రభుత్వంపై కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఫైర్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో అర్ధరాత్రి, అప రాత్రి, తెల్లవారకముందే అరెస్టులు చేయడం ఏందీ? అని ప్రశ్నించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ ఏమైనా బందిపోటా? ఉగ్రవాదా? గజ దొంగనా? అని నిలదీశారు.ప్రశ్నించే గొంతులను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించడం ఈ ప్రభుత్వంలో లేనట్టు కనిపిస్తుంది? నిజంగా నేరం చేసి ఉంటే ముందుగా నోటీసులు ఇవ్వండి? అరెస్టు చేయాలంటే అరెస్ట్ వారెంట్ చూయించండి? ఇవేమి లేకుండా ఉగ్రవాది లెక్క తెల్లవారకముందే ఇంటికి వచ్చి పట్టుకెళ్ళడం ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యక వాదులందరూ ఖండించాల్సిన అరెస్ట్ ఇది కేతిరెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇచ్చిన హామీలు అమలు చేస్తేలేవని ప్రజల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడము ప్రజా పాలనలో కామన్ అయిపోయింది. అరెస్టులతో బెదిరింపులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరు ఇది ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, బ్లాక్‌మెయిల్ దందాలు రాష్ట్రంలో శరమాములైపోయాయి.

తస్మాత్ జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. ఈ సమయములో ప్రజలంతా ఏకధాటిపై ఉండి అన్యాయం ఎదిరించాల్సిందే. న్యాయం కోసం పోరాడాల్సిందే. ఆ పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు, అరెస్టులు, గొంతు నొక్కడాలు ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. అక్రమ అరెస్టులకు భయపడేది లేదు ప్రజల పక్షాన నిలబడతాం.. నిలదీస్తాం.. కొట్లాడుతాం. అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాసులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాని కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు.

## కోడిగుడ్లతో బీజేపీ ఎమ్మెల్యేపై దాడి



**హైదరాబాద్ :**కర్ణాటక మాజీ మంత్రి, రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే, బీజేపీ నేత మునిరత్న నాయుడి పై కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు. అత్యాచారం కేసులో అరెస్ట్ అయ్యి మునిరత్న బెయిల్ మీద బయటకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే నేడు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా.. లక్ష్మీనగర్‌లో నిర్వహించిన వేడుకలో మునిరత్న పాల్గొన్నారు.ఈ వేడుక అనంతరం మునిరత్నం తిరిగి వెళుతుండగా.. కొందరు వ్యక్తులు అత డిపై గుడ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదు పులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మునిరత్న స్పందిస్తూ.. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ అతని తమ్ముడు నన్ను చంపడానికి కుట్ర పన్నారని ఆరోపించాడు.

## ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న సిరియా మాజీ అధ్యక్షుడి భార్య.. బతికే ఛాన్స్ 50 శాతమే..!

**హైదరాబాద్ :**సిరియాలో తిరుగుబాటుదళాల ఆక్రమణతో అధికారం కోల్పోయిన మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి పారిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన రష్యాలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించి పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. మొన్నటికి మొన్న అసద్ నుంచి భార్య అస్మా అసద్ విడాకులు కోరుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా నివేదించిన విషయం తెలిసిందే. తాజాగా అస్మా అసద్ ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్నట్లు తెలిసింది.అస్మా అల్ అసద్ గత కొంత కాలంగా లుకేమియా బాధపడుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ వ్యాధి తీవ్రమైనట్లు తెలుస్తోంది. రష్యాలోని రహస్య ప్రదేశంలో ఐసోలేషన్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఆమె పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు పేర్కొంది. ఆమె బతికే అవకాశం 50/50 మాత్రమే ఉందని సదరు కథనాలు నివేదిస్తున్నాయి.కాగా, అస్మా అల్ అసద్ లుకేమియా బారిన పడినట్లు ఈ ఏడాది మేలో అప్పటి సిరియా అధ్యక్ష కార్యాలయం ప్రకటించిన విషయం తెలిసిందే. 'సిరియా ప్రథమ పౌరురాలు ఆస్మా లుకేమియా బారినపడినట్లు వైద్య పరీక్షల్లో తేలింది' అని సిరియా ప్రెసిడెంట్ ఆఫీస్ తన ప్రకటనలో పేర్కొన్నది. లుకేమియా అనేది తెల్లరక్త కణాల్లో వచ్చే ఒక ప్రమా దకరమైన ఇన్‌ఫెక్షన్ అని వెల్లడించింది. కాగా, ఆమె 2019లో రొమ్ము క్యాన్సర్ బారిన పడిన విషయం తెలిసిందే. ఏడాదిపాటు చికిత్స పొందిన అనంతరం కోలుకున్నారు. ఆ తర్వాత నాలు గేళ్లు తిరగకుండానే లుకేమియా బారినపడ్డారు.అస్మా ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లో సిరియన్ తల్లిదండ్రులకు 1975లో జన్మించారు. అక్కడే పుట్టి పెరిగారు. 2000 సంవత్సరంలో సిరి యాకు వచ్చారు. అదే ఏడాది డిసెంబర్‌లో అసద్‌తో అస్మా వివాహం జరిగింది. అప్పటి నుంచి ఆమె ఆ దేశ మొదటి మహిళగా కొనసాగుతున్నారు.



## గాజా దాడిలో అయిదుగురు జర్నలిస్టులు మృతి



**గాజా:** గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. నుసైరత్ ఏరియాలో ఆ దాడి జరిగింది. ఆ ఘటనలో అయిదుగురు జర్నలిస్టులుమృతిచెందారు. వాహనంలో ప్రయాణిస్తున్న వారిపై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. అల్ అవద్ ఆస్పత్రి గేట్ల వద్ద బాంబు దాడి జరిగింది. ఎరుపు రంగు అక్షరాలతో ప్రెస్ అని రాసి ఉన్న వాహనంపై అటాక్ జరిగింది. పాలస్తీనా ఛానల్ అల్ కుద్స్ టుడేకు చెందిన జర్నలిస్టులు ఆ వాహనంలో ఉన్నట్లు తెలిసింది. వాహనం పూర్తిగా ధ్వంసమైన ఫోటోను రిలీజ్ చేశారు.

## ముంబైలో 13వేల జీతగాడు.. కానీ గర్ల్‌ఫ్రెండ్‌కు 4బీహెచ్‌కే ఫ్లాట్ గిఫ్ట్ ఇచ్చాడు

**ముంబై:** మహారాష్ట్రకు చెందిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా చేస్తున్న హర్షల్ కుమార్ అనే వ్యక్తి భారీ మోసానికి పాల్పడ్డాడు. 13 వేల జీతం తీసుకునే ఆ వ్యక్తి.. అక్రమ రీతిలో 21 కోట్లు సంపాదించాడు. ఆ డబ్బుతో అతను లగ్జరీ కార్లు కొన్నాడు. ఇంకా తన గర్ల్‌ఫ్రెండ్‌కు 4బీహెచ్‌కే ఫ్లాట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడు. వివరాల్లోకి వెళ్తే.. ఛత్రపతి సంభాజినగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కాంట్రాక్టు స్టాఫ్‌గా చేస్తున్న హర్షల్ కుమార్ అక్రమార్జనకు తెగించాడు. అతనితో పాటు ఉద్యోగం చేసే యశోదా శెట్టిని పోలీసులు అరెస్టు చేశారు. ఆమె భర్త బీకే జీవన్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.23 ఏళ్ల హర్షల్ చాలా చాకచక్యంగా డబ్బును కాజేశాడు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు చెందిన ఓ పాత లెటర్‌హెడ్ ద్వారా బ్యాంకుకు ఈమెయిల్ చేశాడు. అకౌంట్‌తో లింకున్న ఈమెయిల్ అడ్రాసును మార్చాలని కోరాడు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అకౌంట్‌తో సరిపోయే రీతిలో ఉన్న కొత్త ఈమెయిల్ అకౌంట్ ఓపెన్ చేశాడు. కేవలం ఒక్క అక్షరం తేడా ఆ అకౌంట్ తెరిచాడు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ బ్యాంక్ అకౌంట్‌తో లింకున్న ఆ అడ్రస్‌తో .. లావాదేవీలకు అవసరమైన ఓటీపీలను హర్షల్ ఓపెన్ చేసేవాడు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యాన్ని యాక్టివేట్ చేశాడు. జూలై ఒకటి నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు బ్యాంకు ఖాతా నుంచి 21.6 కోట్లు కాజేసి వాటిని 13 బ్యాంకు అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేశాడు.ఆ డబ్బుతో అతను 1.2 కోట్లు ఖరీదైన బీఎండబ్ల్యూ కారు కొన్నాడు. 1.3 కోట్లతో మరో ఎస్‌యూవీ తీసుకున్నాడు. 32 లక్షల ఖరీదైన బీఎండబ్ల్యూ బైక్ కూడా కొన్నాడు. ఛత్రపతి సంభాజినగర్ విమానాశ్రయం వద్ద ఉన్న విలాసవంతమైన 4 బీహెచ్‌కే ఫ్లాట్‌ను గర్ల్‌ఫ్రెండ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు. ఈ కేసులో మరికొంత మంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. డబ్బు లావాదేవీలకు చెందిన ఇతర అకౌంట్లను పరిశీలిస్తున్నారు. లగ్జరీ కార్లను ఇప్పటికే సీజ్ చేశారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అకౌంట్లో అక్రమాలు జరుగుతున్నట్లు ఓ అధికారి గుర్తించి ఫిర్యాదు ఇవ్వడంతో హర్షల్ బాగోతం బయటకు వచ్చింది.

ప్రధాన నిందితుడు హర్షల్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. మరో ఇద్దర్ని ఇప్పటికే అరెస్టు చేశారు. కొన్ని బంగారు ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.



## సీఎం రేవంత్ ఫ్లెక్సీలు తీస్తుండగా షాక్ కొట్టి ఇద్దరు యువకులు మృతి



**మెదక్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న మెదక్ జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఏడుపాయల ఆలయంతో పాటు మెదక్ చర్చిని రేవంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు.. రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ భారీగా ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు.అయితే సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగిసిన అనంతరం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో ఈ ఫ్లెక్సీలను తొలగిస్తుండగా ఘోరం జరిగింది. ఫ్లెక్సీలను తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఫ్లెక్సీ పూర్తిగా మంటలకు దగ్ధమైంది. ఆ ఇద్దరు యువకులు కూడా పూర్తిగా కాలిపోయారు. మృతదేహాలు నల్లగా మారిపోయాయి. మృతులను కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కం నవీన్ (22), పసుల ప్రశాంత్ (23) గా గుర్తించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కిష్టాపూర్ గ్రామానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల రాకతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## రోజూ మునగాకులను ఏదో ఒక విధంగా తినాల్సిందే.. లేదంటే ఈ లాభాలను కోల్పోతారు..!

**హైదరాబాద్ :** మన చుట్టూ పరిసరాల్లో అనేక మొక్కలు, వృక్షాలు పెరుగుతుంటాయి. వాటిల్లో ఆయుర్వేద పరంగా ఔషధాలుగా ఉపయోగపడేవి చాలానే ఉంటాయి. కానీ చాలా వరకు చెట్లను మనం అంతగా పట్టించుకోం. వాటిల్లో ఉండే ఔషధ గుణాల గురించి తెలిస్తే మాత్రం అందరూ ఆశ్చర్యపోతారు. అవును, అలాంటి వృక్షాల్లో మునగ చెట్టు కూడా ఒకటి. ఇది మన చుట్టూ పరిసరాల్లోనే పెరుగుతుంది. మునగ కాయలను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. ఈ కాయలతో అనేక రకాల వంటకాలను కూడా చేస్తుంటారు. అయితే మునగ కాయలే కాదు మునగ ఆకులు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. మునగ ఆకులను సూపర్ ఫుడ్‌గా కూడా వైద్యులు చెబుతుంటారు. వీటితో 300 వరకు రోగాలను నయం చేసుకోవచ్చని అంటుంటారు. మునగాకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుక మునగాకులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..మునగాకులను నేరుగా ఎవరూ తినలేరు. కానీ పొడిలా చేసి వాడుకోవచ్చు. లేదా ఈ ఆకులతో పచ్చడి, పప్పు వంటివి చేసి కూడా తినవచ్చు. సాంబార్ లేదా రసం వంటి వాటిల్లోనూ ఈ ఆకులను వేసి వండుకోవచ్చు. మునగ ఆకులను తింటూ ఉంటే క్రమంగా రుచిగానే అనిపిస్తాయి. ఈ ఆకులను తినడం వల్ల అనేక యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మునగాకుల్లో ఫైబర్, అవసరం అయిన అమైనో ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఇవి జీర్ణక్రియను పెంచుతాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.రోగాలు రావు..మునగాకుల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల మునగాకులను తింటే సుమారుగా 18 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. అలాగే 9100 ఐయూ మేర విటమిన్ ఎ, 130 మిల్లీగ్రాముల క్యాల్షియం, 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. 100 గ్రాముల మునగాకులను తింటే సుమారుగా 220 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. అలాగే వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాము. రోగాలు రాకుండా చూసుకోవచ్చు. మునగాకుల్లో ఉండే విటమిన్ ఎ, సి కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేందుకు ఉపయోగపడతాయి. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖంపై ముడతలు పోతాయి. యవ్వనంగా కనిపిస్తారు.షుగర్ లెవల్స్ తగ్గుతాయి..మునగాకులను తినడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. దీంతో నీరసం, అలసట నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. ఉదయం ఈ ఆకులను తింటే రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పని చేసినా అలసిపోరు. మునగాకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. మునగాకులను తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి మునగాకులను ఒక వరం అనే చెప్పవచ్చు. ఇలా మునగాకులను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ ఏదో మరిచిపోకండి.



## బీమాకు తగ్గుతున్న గిరాకీ.. ఏటేటా పడిపోతున్న కొత్త పాలసీ కవరేజీలు

**హైదరాబాద్ :** ఓవైపు దేశంలో 'అందరికీ బీమా' లక్ష్యంతో భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఐఆర్‌డీఏఐ) ముందుకెళ్తుంటే.. మరోవైపు ఏటేటా పాలసీలు తీసుకునేవారి సంఖ్య క్షీణిస్తున్నది. 2047కల్లా ప్రతీ భారతీయునికి బీమా ఉండాలన్నది బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ ఆశయం. కానీ గత రెండు ఆర్థిక సంవత్సరాల తీరును చూస్తే.. ఇది నెరవేరడం అంత ఈజీ కాదని సష్టమైపోతున్నది. అవును.. ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదికలోని వివరాలను చూస్తే ఇంతే మరి.గత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశంలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ (జీడీపీలో వార్షిక ప్రీమియంల నిష్పత్తి) 3.7 శాతానికి పరిమితమైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 4 శాతంగా ఉండటం గమనార్హం. ఇక 2021-22లోనైతే 4.2 శాతంగా నమోదైంది. దీంతో ఏండ్లు గడుస్తున్నకొద్దీ కొత్త పాలసీలు అంతకంతకూ పడిపోతున్నాయన్నమాట. ఏటేటా ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తున్న బీమా ప్రీమియంల ఆధారంగా ఈ బీమా పెనెట్రేషన్‌ను అంచనా వేస్తారన్న విషయం తెలిసిందే.జీవిత బీమాలో..జీవిత బీమాను తీసుకోవడంలో చాలామంది అంతగా ఆసక్తి చూపట్లేదని తాజా ఐఆర్‌డీఏఐ రిపోర్టు ఆధారంగా తేటతెల్లమవుతున్నది. ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన సంవత్సర కాలంలో లైఫ్ ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వృద్ధిరేటు 2.8 శాతానికి తగ్గుముఖం పట్టింది. అంతకుముందు ఏడాదిలో ఇది 3 శాతంగా ఉన్నది. ఇక నాన్-లైఫ్ కవరేజీలు 1 శాతంతో స్థిరంగా ఉన్నాయి. దీంతో దేశంలో బీమా వ్యాప్తికి మరింతగా కృషి చేయాలని బీమా రంగ సంస్థలకు ఐఆర్‌డీఏఐ పిలుపునిచ్చింది. వచ్చే 23 ఏండ్లలో (2047 నాటికి) దేశంలోని మొత్తం జనాభాకు బీమా సదుపాయం ఉండేలా శ్రమించాలన్నది.పెరిగిన తలసరి ప్రీమియంగత ఆర్థిక సంవత్సరం తలసరి బీమా ప్రీమియం 95 డాలర్లకు పెరిగింది. అంతకుముందు ఇది 92 డాలర్లే. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్‌లో 22 నుంచి 25 డాలర్లకు పెరగగా.. లైఫ్ ఇన్సూరెన్స్‌ల్లో 70 డాలర్లుగానే ఉన్నది. కాగా, 2016-17 నుంచి ఏటా తలసరి బీమా ప్రీమియంలు పెరుగుతూనే ఉన్నట్టు ఐఆర్‌డీఏఐ చెప్తున్నది. ఇదిలావుంటే గత ఏడాది ప్రపంచ బీమా నమోదులో వృద్ధి 7 శాతంగా ఉన్నది. జీవిత బీమాలో 2.9 శాతంగా, జీవితేతర బీమా పాలసీల్లో 4.1 శాతంగా ఉన్నట్టు అంచనా.ఇక 2023లో ప్రపంచ తలసరి బీమా ప్రీమియం 889 డాలర్లుగా ఉన్నది. అమెరికా, దక్షిణ కొరియా, బ్రిటన్‌లలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వరుసగా 11.9, 11, 9.7 శాతాలుగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోనూ 11.5 శాతం నమోదవడం విశేషం.



# ఏపీ బీజేపీ.. పురందేశ్వరి రూటే సెపరేటు.. !



**హైదరాబాద్ :**జంపింగ్‌లపై దృష్టి పెట్టడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ పుంజుకునే పరిస్థితి లేదని.. సభ్యత్వాలపై దృష్టి పెట్టి.. పార్టీ పుంజుకునేలా చేయాలని వారు కోరుతున్నారు. బీజేపీ ఏపీ చీఫ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి సీనియర్ నాయకుల నుంచి మరో సెగ మొదలైంది. ఆడారి ఆనంద్‌కుమార్‌ను పార్టీలోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే.. దీనిని విశాఖ బీజేపీ నాయకులు హర్షించడం లేదు. ఆయన వల్ల పార్టీకి ఒరిగేది ఏమీ లేదని అంటున్నారు. జంపింగ్‌లపై దృష్టి పెట్టడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ పుంజుకునే పరిస్థితి లేదని.. సభ్యత్వాలపై దృష్టి పెట్టి.. పార్టీ పుంజుకునేలా చేయాలని వారు కోరుతున్నారు. ఆ ఇద్దరిపై వేటు.. నాగబాబు, పల్లాకు చాన్స్!? అయితే.. సభ్యత్వాల విషయాన్ని క్షేత్రస్థాయి నాయకులకు వదిలేసిన పురందేశ్వరి.. తాను మాత్రం జంపింగులపై వల విసురుతున్నారు. ఎవరైనా ఉంటే వచ్చేలా చూడండి! అని తన కోటరీ నాయకులకు చెబుతున్నారు. మరోవైపు.. సీనియర్లు ఈప్రతిపాదనను తప్పుబడుతున్నారు. వారిని సమన్వయం చేసుకుని ముందుకు సాగడంలో చిన్నమ్మ విఫలమవుతున్నారు. ప్రస్తుతానికి అంతర్గత కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. ఈ విషయంలో పైకి ఏమీ మాట్లాడకపోయినా.. పురందేశ్వరి అంతర్మథనం చెందుతున్నారు. పోలీసులు వద్దంటే.. అస్సలు వద్దని... డీజీపీ హాట్ కామెంట్స్!! పైగా.. పురందేశ్వరి ప్రమేయం లేకుండానే కొందరు పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది కూడా ఆమెకు ఇబ్బందిగానే ఉంది. పార్టీని క్షేత్రస్థాయిలో బలపరచాల్సి ఉంది. హిందూత్వకు దూరంగా ఉన్నట్టుగా అనిపిస్తోంది. అసలు పార్టీ నాడిని తెలుసుకోవడంలో కొందరు విఫలమవుతున్నారు అని సోము వీర్రాజు వంటి వారు ఆక్షేపిస్తున్నారు. ఇది పురందేశ్వరిని టార్గెట్ చేసుకుని చేస్తున్న వ్యాఖ్యలేనన్న విషయం అందరికీ తెలిసిందే. కొంటాస్ తో ఢీ.. 20 శాతం ఫీజు కోత.. కోహ్లిపై తప్పిన వేటు అయితే.. కేంద్రంలోని కీలక నేతల దన్ను ఉన్న కారణంగా ఆమెను నేరుగా ఎవరూ ఏమీ అనకపోయినా.. మార్పు కోసం ప్రయత్నిస్తున్నారు. వచ్చే ఏడాదితో ఏపీ చీఫ్ పదవీ కాలం ముగియనుంది. దీంతో ఆమెను తప్పించేదిశగా ప్రయత్నాలు కూడాసాగుతున్నాయి. మరోవైపు.. చిన్నమ్మ కూడా.. కేంద్రంలో ఏదో ఒక మంత్రి పదవి ఇస్తే.. చాలన్నట్టుగా ఎక్కువ భాగం ఢిల్లీలోనే ఉంటూ.. అక్కడప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీంతో సభ్యత్వ నమోదులో పార్టీ వెనుక బడిపోయింది. ఈ పరిణామాలతో క్షేత్రస్థాయి నాయకులు.. ఎవరికి నచ్చినట్టు వారు వ్యవహరిస్తున్నారనేది పార్టీలో జరుగుతున్న చర్చ.

# సంక్రాంతికి రోడ్లు సిద్ధమయ్యేనా?



**హైదరాబాద్ :** ప్రభుత్వ నిర్దేశం ప్రకారం డిసెంబర్ మొదటివారంలో 2,511 కి.మీ., రెండో వారంలో 3 వేల కిలోమీటర్లు, మూడు, నాలుగో వారానికి 3,500 కిలోమీటర్లు, జనవరి 15 నాటికి 7,500 కిలోమీటర్లు పూర్తి చేయాలని లక్ష్యం విధించింది. ఏపీలో పెద్ద ఎత్తున చేపడుతున్న రోడ్ల మరమ్మతు పనులు లక్ష్యం మేరకు పూర్తవుతాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో పూర్తిగా గోతులమయైన రోడ్లను సంక్రాంతి నాటికి బాగు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గుంతల్లేని రహదారుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. నవంబర్ 2న మొదలైన ఈ కార్యక్రమంలో సంక్రాంతి నాటికి పాట్ హోల్ ఫ్రీ రోడ్లు ఉండాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. ఇందుకోసం దాదాపు 861 కోట్ల రూపాయలను విడుదల చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా పనులు జరుగుతున్నా, గత బకాయిలు, వాతావరణ ప్రతికూలతల వల్ల సంక్రాంతి నాటికి లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ ఇద్దరిపై వేటు.. నాగబాబు, పల్లాకు చాన్స్!? రాష్ట్రంలో 19,911 కిలోమీటర్ల మేర రహదారులపై గోతులు పూడ్చాలని ప్రభుత్వం భావించింది. చాలా రోడ్లు కిలోమీటర్ల మేర గోతులతో నిండిపోవడంతో ప్రయాణం దుర్లభంగా మారింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే రహదారుల మరమ్మతులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి సంక్రాంతి నాటికి వాటిని సుందరంగా తీర్చిదిద్దాలని భావించింది. గత ప్రభుత్వంలో రోడ్లను నిర్లక్ష్యం చేయడంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు జోకులు వేసుకునే పరిస్థితి ఎదురైంది. దీంతో ఇది ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది. దీంతో చంద్రబాబు ప్రభుత్వం వచ్చీరాగానే రోడ్లు మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించి 861 కోట్ల రూపాయలను సమకూర్చింది. నవంబర్ నుంచి జనవరి మధ్య 19,911 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేయాలని భావించింది. అయితే ప్రస్తుతం నిర్దేశించిన లక్ష్యంలో నాలుగో వంతు మాత్రమే పనులు అయ్యాయి. ప్రభుత్వ గడువు ప్రకారం ఇంకో 20 రోజులు సమయం ఉండగా, మిగిలిన పనులు ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడం లేదు. పోలీసులు వద్దంటే.. అస్సలు వద్దని... డీజీపీ హాట్ కామెంట్స్!! ఇటీవల ఈ పనులపై సమీక్షించిన సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా క్లాసు పీకారు. సంక్రాంతికి ఇతర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వచ్చేవారు ఎవరూ రోడ్లు బాగాలేవంటూ ఫిర్యాదు చేయకూడదని, అలాంటి విమర్శలు వస్తే స్థానిక ఎమ్మెల్యేలను బాధ్యులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ, కొన్ని ప్రధాన సమస్యలు రోడ్ల పనులు ముందుకు వెళ్లకుండా స్పీడ్ బ్రేకర్లుగా మారుతున్నాయని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గత ఏడాది రోడ్ల మరమ్మతులు చేసిన కాంట్రాక్టర్లకు సుమారు రూ.200 కోట్లు బకాయి ఉండిపోయింది. ఈ డబ్బు చెల్లిస్తే కానీ, కొత్త పనులు చేయలేమని కాంట్రాక్టర్లు తెగేసి చెబుతుండటంతో పనులు ముందుకు కదలడం లేదు. కొంటాస్ తో ఢీ.. 20 శాతం ఫీజు కోత.. కోహ్లిపై తప్పిన వేటు వాస్తవానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలెంజ్ గా తీసుకుని గోతులు లేని రోడ్ల కార్యక్రమాన్ని చేపట్టింది. 19,911 కిలోమీటర్ల మేర మరమ్మతుల కోసం 4210 టెండర్లను పిలిచారు. కాంట్రాక్టర్లు ఈ పనులు చేసేందుకు టెండర్లు వేసినా గత బకాయిలు చెల్లించాలనే నిబంధన విధిస్తూ పనులను ఆలస్యం చేస్తున్నారు. మరోవైపు తుఫాన్లు, అల్పపీడనాల వల్ల రాయలసీమ, ఉత్తరాంధ్రలో రోడ్ల పనులు కదలడం లేదు. ప్రభుత్వ నిర్దేశం ప్రకారం డిసెంబర్ మొదటి వారంలో 2,511 కి.మీ., రెండో వారంలో 3 వేల కిలోమీటర్లు, మూడు, నాలుగో వారానికి 3,500 కిలోమీటర్లు, జనవరి 15 నాటికి 7,500 కిలోమీటర్లు పూర్తి చేయాలని లక్ష్యం విధించింది. కానీ, ఇప్పటివరకు కేవలం 5 వేల కిలోమీటర్ల మేరే మరమ్మతులు పూర్తయ్యాయి. మరో 20 రోజుల్లో మిగిలిన పనులు చేపట్టే అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనేది ఆసక్తి రేపుతోంది.

# విమాన ప్రమాదంలో కొత్త ట్విస్ట్... డ్రోన్ అనుకుని రష్యా కాల్పులు?



**హైదరాబాద్ :** అజర్ బైజన్ లోని బాకు నగరం నుంచి రష్యా లోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నీ కి ప్రయాణిస్తుండగా.. కజికిస్తాన్ లోని అక్టావ్ లో ఈ విమానం కూలిపోయింది కజకిస్థాన్ లో అజర్ బైజన్ ఎయిర్ లైన్స్ కు చెందిన విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జే2-8243 అనే ఈ విమానం కుప్పకూలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో 38 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధృవీకరించారు! ప్రమాదానికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక ప్రమాదం జరిగిన తర్వాత కనిపిస్తున్న విమానం ఫోటోలు కొత్త చర్చకు తెరలేపాయి. ఇందులో భాగంగా... విమానం బాడీపై రకరకాల సైజుల్లో హోల్స్ పడి ఉన్నాయి. ఇదే సమయంలో విమానం లోపలా ప్రమాదానికి ముందే చెల్లచెదురుగా పరిస్థితి ఉందని అంటున్నారు. ఆ ఇద్దరిపై వేటు.. నాగబాబు, పల్లాకు చాన్స్!? వీటికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు ఆన్ లైన్ లో ప్రత్యక్షమవ్వగా.. అవి వైరల్ గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో... ఈ విమాన ప్రమాదానికి పొగమంచో, పక్షిని ఢీకొనడమో కారణం కాదని.. ఈ ప్రమాదానికి రష్యానే కారణం అని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అవును... అజర్ బైజన్ లోని బాకు నగరం నుంచి రష్యా లోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నీ కి ప్రయాణిస్తుండగా.. కజికిస్తాన్ లోని అక్టావ్ లో ఈ విమానం కూలిపోయింది. దీంతో... పక్షి తగలడంతో పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ కు ప్రయత్నిస్తుండగా ప్రమాదం జరిగిందని రష్యా ఏవియేషన్ పేర్కొంది.పోలీసులు వద్దంటే.. అస్సలు వద్దని... డీజీపీ హాట్ కామెంట్స్!! అయితే.. ప్రమాద దృశ్యాలనూ, ప్రమాదానికి ముందువిగా చెబుతున్న పలు వీడియోలను చూసిన నెటిజన్లు మాత్రం పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం... రష్యా-ఉక్రెయిన్ మధ్య దాడులు జరగడమే అని అంటున్నారు. ఈ విమానాన్ని ఉక్రెయిన్ కు చెందిన డ్రోన్ గా భావించడం వల్లే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కూల్చే సినట్లు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా... ఉక్రెయిన్ డ్రోన్ ల దాడులను రష్యా తిప్పుకొడుతున్న సమయంలోనే పైలట్ అప్రమత్తమై ఓ కాల్ పంపించారని కొన్ని పత్రికల కథనాలు పేర్కొన్నాయి. ఇదే సమయంలో... వైరల్ అవుతున్న కొన్ని ఫోటోల్లో విమానం బాడీపై బుల్లెట్ ఆనవాళ్లు కనిపించినట్లు వెల్లడించాయి. దీంతో..మారింది.

# పోలీసులు వద్దంటే.. అస్సలు వద్దని... డీజీపీ హాట్ కామెంట్స్!!




**హైదరాబాద్ :**ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై చర్చలు జరిగాయని అంటున్నారు. ఈ రోజు తెలుగు సినిమా ఇండస్ట్రీకి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... తెలంగాణ ప్రభుత్వంతో తెలుగు సినిమా ఇండస్ట్రీ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై చర్చలు జరిగాయని అంటున్నారు. ఈ సందర్భంగ డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వ పెద్దలతో సినీ ప్రముఖుల సమావేశం జరిగిందనే సంగతి తెలిసిందే. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర డీజీపీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. ఇందులో భాగంగా.. బౌన్సర్లు, సినిమా కార్యక్రమాలకు పోలీసుల అనుమతులు మొదలైన వాటిపై స్పందించారని అంటున్నారు ఆ ఇద్దరిపై వేటు.. నాగబాబు, పల్లాకు చాన్స్!? ఇందులో భాగంగా... పోలీసుల నిర్ణయాలను టాలీవుడ్ పెద్దలు గౌరవించాలని అన్నారని అంటున్నారు. ఇదే సమయంలో... బౌన్సర్లను నియమించుకునేటప్పుడు న్యాయ సమ్మతం ఉండాలని సూచిస్తూ.. ఇటీవల బౌన్సర్ల తీరు, ప్రవర్తన ఏమాత్రం బాగాలేదని మండిపడ్డారని అంటారు. ఈ సందర్భంగా.. ఏ ఈవెంట్ కి అయినా ముందస్తు అనుమతులు తీసుకోవాలని డీజీపీ సూచించారని తెలుస్తోంది. ఒకసారి ఏదైనా అనుమతి విషయంలో పోలీసులు వద్దంటే వినాలని డీజీపీ సూటిగా చెప్పారని అంటున్నారు. ఇదే సమయంలో... శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని.. బౌన్సర్ల విషయంలోనూ సీరియస్ గా ఉంటామని.. ప్రధానంగా బౌన్సర్ల ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, బౌన్సర్లు సహరించకపోతే చట్టపరమైన అంటున్నారు.

## ఉత్తరాదిపై మంచు దుప్పటి.. హిమాచల్‌కు ఆరెంజ్ అలర్ట్.. 226 రోడ్లు మూసివేత




**హైదరాబాద్ :**చలి తీవ్రతకు ఉత్తర భారతం గజగజ వణికిపోతోంది. జమ్ము కశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు.హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి,
ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్ సేవల్లో అంతరాయం.. ప్రయాణికుల అసహనం




**హైదరాబాద్ :**రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి.
ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది.మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని, లేదంటే మెయిల్ చేయాలని సూచించింది.కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహకానికి గురవుతున్నారు.

## నడిరోడ్డుపై మంటల్లో చిక్కుకున్న రూ.కోట్లు ఖరీదైన లాంబోర్గినీ కారు..



**హైదరాబాద్ :**మహారాష్ట్ర ముంబై షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్ కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

## బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్..



**హైదరాబాద్:** బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

## జపాన్ ఎయిర్‌లైన్స్‌పై సైబర్ దాడి.. విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం




**హైదరాబాద్ :**జపాన్ ఎయిర్‌లైన్స్ సైబర్ దాడి జరిగింది. దీంతో దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం పడింది. టికెట్ల బుకింగ్ సేవలు నిలిచిపోయాయి ఎయిర్‌పోర్ట్స్‌లో బ్యాగేజీ చెక్-ఇన్ సిస్టమ్‌లో కూడా సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని జపాన్ ఎయిర్‌లైన్స్ సంస్థ వెల్లడించింది.గురువారం ఉదయం 7:24 గంటల నుంచి దేశీయ, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లలో సమస్యలను గుర్తించినట్లు పేర్కొంది. సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు కలిగి అసౌకర్యానికి ఈ సందర్భంగా ఎయిర్‌లైన్స్ క్షమాపణలు తెలియజేసింది. కాగా.. జపాన్ ఎయిర్‌లైన్స్ ఆ దేశంలోనే రెండో అతిపెద్ద విమానయాన సంస్థ. ప్రస్తుతం సైబర్ దాడి కారణంగా ఈ సంస్థకు చెందిన పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# పెద్దచెరువులో భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్ మృతదేహం




**కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా అడ్లూరు ఎల్లారెడ్డి పెద్దచెరువులో భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్ మృతదేహం లభించింది. ఇప్పటికే అదే చెరువులో బీబీపేట పీఎస్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శృతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ మృతదేహాలు లభించిన విషయం తెలిసిందే. ఎస్ఐతోపాటు శృతి, నిఖిల్ బుధవారం నుంచి కనిపించకుండా పోయారు. వారి వస్తువులు సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున కనిపించడంతో పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయానికి శృతి, నిఖిల్ మృతదేహాలు చెరువులో లభించగా, గురువారం ఉదయం ఎస్ఐ మృతదేహం కూడా దొరికింది. భిక్కనూరు ఎస్సై సాయి కుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్‌ఆఫ్ వస్తుండటంతో పోలీసు అధికారులు ఆయన కోసం ఆరా తీయడం ఆరంభించారు. ఇదే క్రమంలో బీబీపేట పీఎస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శృతి.. విధులు ముగిసినా ఇంటికి రాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో ఉన్నట్టు గుర్తించి అక్కడకు వెళ్లారు. చెరువుకట్టపై ఎస్ఐ సొంత కారులో ఫోన్లు,
చెప్పులు లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా ఎస్ఐ సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్‌గా గుర్తించారు. కాగా, వీరు ఆత్మహత్యకు పాల్పడ్డారా లేదా అనే విషయం పోస్టుమార్టం అనంతరం తెలుస్తుందని జిల్లా ఎస్పీ సింధూశర్మ అన్నారు. వారి మృతికిగల కారణాలు ఇంకా తెలియరాలేదని వెల్లడించారు. అయిఏ గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నది. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి, బదిలీపై భిక్కనూరుకు వచ్చారు. బీబీపేటలో పని చేసిన సమయంలో వీరికి పరిచయం ఏర్పడిందని భావిస్తున్నారు.

# దీపావళి రోజున రాముని వస్త్రధారణలో వస్తారా?.. ఫుడ్ డెలివరీ బాయ్‌ని నిలదీసిన జాగరన్ మంచ్ నాయకుడు



**ఇండోర్:** దీపావళి రోజున రాముని వేషంలో వస్తారా?.. ఇది శాంటా క్లాజ్ వేషధారణలో ఉన్న ఓ ఫుడ్ డెలివరీ బాయ్‌కి ఎదురైన ప్రశ్న. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో.. క్రిస్మస్ కావడంతో శాంటా క్లాజ్ దుస్తులు వేసుకున్న ఓ జొమాటో డెలివరీ బాయ్ వినియోగధారులకు ఫుడ్ సప్లయ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హిందూ జాగరన్ మంచ్ ఇండోర్ అధ్యక్షుడు సుమిత్ హర్దియా అతడిని అడ్డుకున్నారు. మీరు శాంటా క్లాజ్‌లా దుస్తులు ధరించి ఆర్డర్‌ని డెలివరి చేస్తున్నారా అని ప్రశ్నించాడు. దీంతా ఆ ఏజెంట్ అవునని చెప్పాడు. ఇలాగే దీపావళి పండుగ నాడు ఎప్పుడైనా రాముని వేశం వేసుకుని ప్రజల ఇండ్లకు వెళ్లారా అని నిలదీశారు. లేదని, కానీ ఇప్పుడు మాత్రం కంపెనీ ఆదేశాలతోనే ఈ దుస్తులు ధరించాలని, ప్రజలకు సందేశం ఇవ్వాలని చెప్పిందని డెలివరీ బదులిచ్చారు. అనంతరం ఆ దుస్తులను అతడు విప్పేశాడు.
మనం హిందువులం. ఇలాంటి దుస్తులు వేసుకుని పిల్లలకు ఏం సందేశం ఇస్తున్నామని సుమిత్ ప్రశ్నించారు. అలాంటి సందేశం ఏదైనా ఇవ్వాలనుకుంటే శాంటాక్లాస్ దుస్తులు వేసుకోవడం తప్పనిసరా అన్నారు. అలాంటప్పుడు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజావ్‌లా కూడా దుస్తులు ధరించాలని తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నది.

# ద్రాక్ష పండ్లతో క్వాంటమ్ సెన్సర్ పనితీరు వృద్ధి!



**హైదరాబాద్** :ద్రాక్ష పండ్లపై జరిపిన పరిశోధనలో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. సూపర్ మార్కెట్లలో లభ్యమయ్యే సాధారణ ద్రాక్ష పండ్లు క్వాంటమ్ సెన్సర్ పనితీరును మెరుగుపరిచేందుకు దోహదం చేస్తాయని శాస్త్రవేత్తలు తేల్చారు. ద్రాక్ష జతలు మైక్రోవేవ్‌ల కోసం స్థానికీకరించిన అయస్కాంత క్షేత్ర హాట్‌స్పాట్లను ఉత్పత్తి చేస్తాయని, తక్కువ ఖర్చుతో చిన్న పరిమాణంలో ఉన్న క్వాంటమ్ సెన్సర్లను అభివృద్ధి చేసేందుకు ఇవి సహాయపడతాయని తమ అధ్యయనంలో తేలినట్టు సిడ్నీ లోని మాక్‌క్వెయిరీ యూనివర్సిటీ పరిశోధకులు వెల్లడించారు. ద్రాక్షలు మైక్రోవేవ్ ఒవెన్లలో ప్లాస్మాను, మెరుస్తున్న చార్జ్‌డ్ కణాలను ఉత్పత్తి చేస్తున్న దృశ్యాలతో వారు రూపొందించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ప్లాస్మా ప్రభావాన్ని కలిగించే విద్యుత్తు క్షేత్రాలపై గత అధ్యయనాల్లో దృష్టి సారించినప్పుడు ద్రాక్ష జతలు సైతం అయస్కాంత క్షేత్రాల బలాన్ని రెట్టింపు చేయగలవని రుజువైందని, క్వాంటమ్ సెన్సింగ్ అప్లికేషన్లకు ఇవి ఎంతో కీలకమైనవని మాక్ క్వెయిరీ యూనివర్సిటీ క్వాంటమ్ ఫిజిక్స్ పీహెచ్‌డీ విద్యార్థి అలీ ఫవాజ్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు మీరిచ్చే మర్యాద ఇదేనా..? తెలంగాణ పోలీసులపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ సీనియర్ లీడర్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టుపై పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును ఖండించారు. వేలాది మంది దళిత గిరిజన ప్రజలకు కమిషన్ ద్వారా న్యాయం చేసిన వ్యక్తికి మీరిచ్చే మర్యాద ఇదేనా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పోలీసులను ఆర్ఎస్పీ సూటిగా ప్రశ్నించారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద పెట్టిన కేసే అక్రమం అనుకుంటే, ఆయనకు తోడుగా రక్షణగా వెళ్లిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం? అని ప్రవీణ్ కుమార్ నిలదీశారు.



తెలంగాణ పోలీసులకు నిజంగా చట్టం మీద గౌరవం ఉంటే ముందు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య కేసులో రేవంత్ బ్రదర్స్‌ను కనీసం ప్రశ్నించండి.. అరెస్టు సంగతి తర్వాత చూద్దాం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. గజ్వేల్ కేసులో మైనంపల్లి హనుమంతరావు ని ప్రశ్నించండి. షాద్‌నగర్ కేసులో ఎమ్మెల్యే శంకర్‌పై సుమోటో కేసు పెట్టండి. కొల్లాపూర్‌లో ఎనిమిది నెలల క్రితం జరిగిన శ్రీధర్ రెడ్డి హత్య కేసులో నిందితుల ఆచూకీ కనుక్కోండి. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా మీద కేసు పెట్టండి. మొబిలిటీ వ్యాలీ ఫార్ములా–ఇ రేసు ద్వారా రాష్ట్రానికి వచ్చే కోట్ల రూపాయల ఆదాయానికి గండి కొట్టిన రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టండి అని పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# ‘దీక్షలో ఉన్న ధీరుణ్ణి హతమార్చిన టీడీపీ గూండాలు’.. అంబటి ఫైర్!

**హైదరాబాద్** :ఎక్స్ వేదికగా సంచలన అంశాలను ప్రస్తావిస్తూ, ఆసక్తికర చర్చకు తెరలేపుతూ గత కొన్ని రోజులుగా ఫుల్ ఫామ్ లో ఉన్నట్లు కనిపిస్తున్న మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు .. తాజాగా మరో ట్వీట్ చేశారు.ఎక్స్ వేదికగా సంచలన అంశాలను ప్రస్తావిస్తూ, ఆసక్తికర చర్చకు తెరలేపుతూ గత కొన్ని రోజులుగా ఫుల్ ఫామ్ లో ఉన్నట్లు కనిపిస్తున్న మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు .. తాజాగా మరో ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సంచలన విషయాన్ని లేవనెత్తారు. ఇప్పుడు ఈ విషయం మరోసారి ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.అవును... సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం కొంతకాలం సైలంటుగా ఉన్నట్లు కనిపించిన అంబటి రాంబాబు.. ఇటీవల ఆన్ లైన్ వేదికగా ఫుల్ జోష్ లో కనిపిస్తున్నారు! ఇందులో భాగమా.. ఎక్స్ లో కీలక పోస్టులు పెడుతున్నారు. గత కొన్ని రోజులుగా ‘పుష్ప–2’ సినిమా, తదనంతర పరిణామాలపై వరుస ట్వీట్లు చేసిన



ఆయన.. తాజాగా వంగవీటిపై స్పందించారు. ఇవాళ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా అంబటి రాంబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందులో భాగంగా... “దీక్షలో ఉన్న ధీరుణ్ణి టీడీపీ గూండాలు హతమార్చి నేటికి 36 సంవత్సరాలు... జోహార్ వంగవీటి మోహన రంగా!” అంటు అంబటి రాంబాబు ఎక్స్ లో పోస్ట్ చేశారు. దీంతో... ఈ పోస్ట్ ఒక్కసారిగా వైరల్ గా మారిందని అంటున్నారు.కాగా.. పేద, బలహీన వర్గాల నాయకుడిగా మాస్ ఇమేజ్ తెచ్చుకున్న వంగవీటి రంగా.. కాపు సామాజికవర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు.. ఈ క్రమంలో పెద్ద ఎత్తున అభిమానాన్ని సంపాదించుకున్నారు! ఈ క్రమంలో 1988 డిసెంబర్ 26న పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న ఆయనను.. ప్రత్యర్థులు అతి దారుణంగా హత్య చేశారు!ఈ నేపథ్యంలో... “దీక్షలో ఉన్న ధీరుణ్ణి టీడీపీ గూండాలు హత మార్చి నేటికి 36 సంవత్సరాలు” అంటూ అంబటి రాంబాబు చేసిన పోస్టు ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారిందని అం టు న్నారు. కాగా... వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధ ప్ర స్తుతం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# ఏడాది చివర్లో తెలుగు రాష్ట్రాలకు షాకిచ్చిన ప్రకృతి!



**హైదరాబాద్** :మరో ఐదు రోజులే. కాలగర్భంలో మరో ఏడాది కలిసిపోనుంది. నేటి వర్తమానం కాస్తా రేపటి గతం కానుంది. మరో ఐదు రోజులే. కాలగర్భంలో మరో ఏడాది కలిసిపోనుంది. నేటి వర్తమానం కాస్తా రేపటి గతం కానుంది. ఏడాది మొదట్లో.. చివర్లో ఏదో తెలియని కొత్త ఉత్సాహం అందరిని కమ్మేస్తుంటుంది. ఏడాది మొదట్లో కొత్త ఆశలు.. ఆలోచనలతో అందరూ ఎంతో ఎనర్జిటిక్ గా ఉంటారు. తెలుగు వారైతే మరింత. ఎందుకంటే.. ఏడాది మొత్తంలోనే పెద్ద పండుగ వచ్చేది జనవరిలోనే. ప్రపంచంలో ఎక్కడెక్కడ ఉన్నప్పటికి.. ఊరికి వచ్చేందుకు సంక్రాంతికి మించిన సందర్భం మరొకటి ఉండదన్నట్లుగా ఫీల్ కావటమే. ఆ ఇద్దరిపై వేటు.. నాగబాబు, పల్లాకు చాన్స్!? ఎన్నో పండుగలు ఉన్నప్పటికి.. మూడు రోజుల పాటు చేసుకునే సంక్రాంతి పండుగ మిగిలిన వాటి కంటే సో స్పెషల్. అందునకే ఏడాదంతా కాసుక్కొని కూర్చుంటారు. అందుకే జనవరి వచ్చిందంటే అదోలాంటి హాయి మనసును పట్టేస్తుంది. అదే సమయంలో ఇయర్ ఎండింగ్ లోనూ చక్కిలిగింతల భావన కలుగుతుంది. కారణం.. వాతావరణం చలి.. చలిగా గిలి పెట్టటమే కాదు.. ఎంతో ఆశగా చూసే కొత్త ఏడాది వచ్చేస్తుండటమే. మొత్తంగా ఏడాది ఎండింగ్ లోనూ.. ఏడాది ప్రారంభం ఎగ్జైటింగ్ గా ఉంటుంది. క్రిస్మస్ వచ్చేయటం.. వెళ్లిపోయిన నేపథ్యంలో.. కొత్త సంవత్సరానికి కౌంట్ డౌన్ షురూ అయినట్లే. ఇలాంటి వేళలో వాతావరణ నిపుణులు ఇప్పుడు కొత్త హెచ్చరిక జారీ చేశారు. రానున్న మూడు రోజులు గిలిగింతలు పెట్టే చలితో పాటు.. వణికించే గట్టి వానలు పడుతాయని హెచ్చరిస్తున్నారు. దీనికి కారణం బంగాళాఖాతంలో చోటు చేసుకున్న తీవ్ర అల్పపీడనమే. పోలీసులు వద్దంటే.. అస్సలు వద్దని... డీజీపీ హాట్ కామెంట్స్!! దీని ప్రభావంతో తీరం వెంట తీవ్రమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లుగా పేర్కొన్నారు. వర్షాల తీవ్రత దక్షిణ కోస్తా.. రాయలసీమ జిల్లాల్లో అల్ప పీడన ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. దక్షిణ కోస్తాలోని మత్స్య కారులు సముద్రంలోకి వెళ్లకూడదని వార్నింగ్ ఇస్తున్నారు. అల్ప పీడన కారణంగా తీరం వెంట ఈదురు గాలులు వీస్తాయని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే.. ఏడాది ఎండింగ్ గురించి ఎన్నో కలలు కంటున్న తెలుగు వారికి ప్రకృతి దిమ్మ తిరిగే షాకిచ్చిందని చెప్పాలి.

# చిచ్చు రేపిన అడారి.. ఎలా చేర్చుకుంటారని అయ్యన్న ప్రశ్న!

**హైదరాబాద్** :అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని బీజేపీ చేర్చుకో వడంపై మిత్రపక్షం టీడీపీ తీవ్రంగా పరిగణిస్తోంది. విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ బీజేపీ చేరడం ఏపీలోని ఎన్డీఏ కూటమిలో చిచ్చు రేపింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొ ంటున్న వ్యక్తిని బీజేపీ చేర్చుకోవడంపై మిత్రపక్షం టీడీపీ తీవ్ర ంగా పరిగణిస్తోంది. ఈ విషయమై అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. అడారిని బీజేపీ ఎలా తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన సీఎం కూడా అన్నీ తెలిసి బీజేపీ ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుంటుందని విస్మయం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. ఆ ఇద్దరిపై వేటు.. నాగబాబు, పల్లాకు చాన్స్!? ఏడు నెలలుగా ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా సాగుతున్న కూటమి ప్రయాణంలో చిన్నపాటి కుదుపు మొదలైంది. విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ బీజేపీలో చేరడం రాజకీయంగా ఇరుపార్టీల మధ్య దుమారం రేపింది. కూటమి పార్టీల్లో ఎవరు చేరాలన్నా ముందుగా మూడు పార్టీలు చర్చించి నిర్ణయం తీసుకోవాలని గతంలో నిర్ణయం తీసుకున్నామని, కానీ, అడారి విషయంలో బీజేపీ ఆ నిర్ణయాన్ని అతిక్రమించిందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు రగిలిపోతున్నారని సమాచారం. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ శాసనసభాపక్ష విచారణ ఎదుర్కొంటున్న విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్



ను బీజేపీ చేర్చుకుంటే ఎలాంటి సంకేతాలు వెళతాయో చెప్పాలంటూ అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిలదీసినట్లు చెబుతున్నారు. అయితే తనకేమీ తెలియదని, ఆనంద్ చేరుతున్నట్లు ఒక రోజు ముందే రాష్ట్ర కమిటీ నుంచి తనకు సమాచారం వచ్చినట్లు ఎంపీ సీఎం రమేశ్ చెప్పినట్లు తెలిసింది. పోలీసులు వద్దంటే.. అస్సలు వద్దని... డీజీపీ హాట్ కామెంట్స్!! కొద్దిరోజుల క్రితం వరకు వైసీపీలో కొనసాగిన విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ పై విశాఖ ఉమ్మడి జిల్లా టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. టీడీపీకి కంచుకోటలాంటి డెయిరీపై ఇంకోపార్టీ జెండా ఎగరడాన్ని తొలి నుంచి టీడీపీ పెద్దలు జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖ డెయిరీలో అడారి కుటుంబం పెద్దరికం కొనసాగేలా తామంతా సహకరిస్తే, ఆనంద్ కుమార్ తన స్వార్థం కోసం వైసీపీలోకి వెళ్లిపోయాడని, గత ప్రభుత్వంలో టీడీపీ మద్దతుదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని టీడీపీ నేతలు చెబుతున్నారు. కొంటాస్ తో ఢీ.. 20 శాతం ఫీజు కోత.. కోఫ్లిపై తప్పిన వేటు అలాంటి వ్యక్తి తిరిగి పార్టీలోకి వస్తామంటే క్యాడర్ అంగీకరించడదే ఉద్దేశంతోనే తాము తిరస్కరించామని, పైగా తన అవినీతి మరక కూటమి ప్రభుత్వానికి అంటించే అవకాశం ఉందని వద్దన్నామని, కానీ బీజేపీ మాత్రం ఎలాంటి ఆలోచన లేకుండా చేర్చుకోవడం సరికాదని టీడీపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడైతే బీజేపీ నిర్ణయాన్ని సూటిగా ప్రశ్నిస్తూ టీడీపీ, బీజేపీ ముఖ్యనేతలను నిలదీస్తున్నట్లు సమాచారం. అయ్యన్న ఆగ్రహాన్ని, ఆవేదనను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఈ విషయాన్ని బీజేపీ పెద్దల దృష్టికి తీసుకువెళతానని అయ్యన్నకు నచ్చజెప్పినట్లు సమాచారం. ఇక విశాఖ టీడీపీ నేతలు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నట్లు చెబుతున్నారు. టీడీపీలో అడారి కుటుంబానికి ఎంతో ప్రాధాన్యమిస్తే పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెళ్లిపోయారని, ఇప్పుడు మళ్లీ ప్రభుత్వంలోకి రావడంతో అధికారం పంచన చేరేందుకు ప్రయత్నించారని చెబుతున్నారు. అంతేకాకుండా అడారిపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

# షేక్ హసీనాను అప్పగింత ఇష్యూ...మోడీ సర్కార్ ఏం చేస్తుంది ?



**హైదరాబాద్** :అనంతరం తాత్కాలిక ప్రభుత్వం ఏలుబడిలోకి బన్లాదేశ్ వెళ్ళిపోయింది. తాత్కాలిక ప్రభుత్వం భారత్ తో శత్రువు మాదిరిగా వ్యవహరిస్తోంది. బంగ్లాదేశ్ ఏర్పాటు వెనక భారత్ పోరాటం ఏమీ పెద్దగా లేదని తాత్కాలిక ప్రభుత్వంలో ఉన్న వారు కానీ అక్కడ రాజకీయ నాయకులు కానీ అంటూ భారత్ పట్ల తమ ద్వేషాన్ని చాటుకుంటున్నారుఈ రోజుకీ బంగ్లాదేశ్ లో హిందువుల మీద దాడులు ఆగడంలేదు. దేవాలయాల విధ్వంసం కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇపుడు అసలైన అగ్ని పరీక్షగా మోడీ సర్కార్ ముందు ఒకటి వచ్చి పడింది. భారత్ లో ఉంటున్న షేక్ హసీనాను తమకు అప్పగించాలని తాజగా బంగ్లాదేశ్ నుంచి ప్రభుత్వానికి ఒక లేఖ వచ్చింది.
దీనిని బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సలహాదారు మహ్మద్ తౌహిద్ హుస్సేన్ అధికారికంగా ధృవీకరించారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాను వెనక్కి పంపాలని దౌత్య ప్రక్రియ ద్వారా భారత ప్రభుత్వానికి సందేశం పంపామని ఆయన చెప్పారు. తమ దేశానికి ఆమె కనుక వస్తే తాము మెను ప్రాసిక్యూట్ చేయాలనుకుంటున్నామని కూడా స్పష్టం చేశారు. అందువల్ల ఆమె బంగ్లాకు తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నామని కూడా చెప్పారు.మరో వైపు చూస్తే ఈ ఏడాది అక్టోబర్ 17న బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ ఉత్తర్వును అమలు చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని బంగ్లాదేశ్ ప్రభుత్వం తెలిపింది. అంతే కాదు బంగ్లాదేశ్ భారత్ ల మధ్య ఉన్న పరస్పర అప్పగింతల ఒప్పందాల మేరకు మాత్రమే షేక్ హసీనాను తమ దేశానికి అప్పగించాలని కోరుతున్నామని చెబుతోంది. ఈ అప్పగింతల ఒప్పందం ప్రకారం రెండు దేశాల మధ్య నేరస్తులను అప్పగించుకునేందుకు వీలుంది. 2013లో ఈ ఒప్పందం ఆనాటి యూపీఏ ప్రభుత్వం బంగ్లా ప్రభుత్వం ల మధ్య కుదిరాయి.

## విద్యా, సౌకర్యాలు అందక ఇంటి బాటవెళ్లిన మొత్తం కేజీబీవీ విద్యార్థినీలు ప్రభుత్వం తక్షణమే కేజీబీవీలో విద్యార్థులకు క్లాసులు జరిగే విధంగా చూడాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 26 :**అన్నపురెడ్డిపల్లి మండలం కేజీబీవీలో టీచర్లు, వర్కర్లు సమ్మెలో ఉండడంతో విద్యార్థినీలు చదువులకు దూరమై క్లాసులు జరక్క, సమయానికి అన్ని సౌకర్యాలు అందక ఇంటి ముఖం పట్టారు. కేజీబీవీ లో చదువు చెప్పేటువంటి టీచర్లు, వర్కర్లు గత 20 రోజులుగా కలెక్టరేట్ వద్ద వాళ్ళ న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించక టీచర్ల సమ్మెను నిర్లక్ష్యం వహిస్తూ చదువుకునే విద్యార్థులకు అన్యాయం చేస్తుంది. ఇంకా రెండు నెలల లోనే ఇంటర్మీడియట్ పరీక్షలు, పదో తరగతి పరీక్షలు దగ్గరకు వస్తున్నటువంటి ఈ సమయంలో విద్యార్థులకు విద్య, సౌకర్యాలు అందక ఇబ్బందులు పడుతూ ఇంటి ముఖం పడుతున్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంకా సిలబస్ కూడా పూర్తిగా కంప్లీట్ అవ్వలేదు అన్నారు. గత కాలంలో టీచర్ల సమ్మెకు కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టినటువంటి హామీలను నెరవేరుస్తామని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. కావున ప్రభుత్వం స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేసి విద్యార్థులకు విద్యను అందే విధంగా చూడాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి త్వరగా టీచర్ల సమస్యను పరిష్కరించి టీచర్లు విధులకు హాజరయ్యేలా, పిల్లలకు తిరిగి కేజీబీవీ లో క్లాసులు జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యార్థుల చదువుల కోసం భారీ పోరాటాలకు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్, పాల్గొన్నారు.

ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ 9573375531.

## మంత్రివర్యులు పొంగులేటి శుక్రవారం పాల్వంచ పర్యటనను జయప్రదం చేయాలి

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 26 :**పాల్వంచ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పాల్వంచ మండలంలోని ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం), పాండు రంగా పురం గ్రామాల్లో పర్యటించనున్నారనీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. పాల్వంచ మున్సిపాలిటీ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ శ్రీనన్న ఈ పర్యటనలో లిప్రభాత్ నగర్ లో ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి పనులను ప్రారంభిస్తారన్నారు. పాండురంగాపురం లో 10 కోట్ల వ్యయంతోలినిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారని, శ్రీనన్న అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పాల్గొని మంత్రి పర్యటనను జయప్రదం చేయవలసిందిగా కొత్వాల కోరారు. ఈ సమావేశంలో లిమా జీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ సామా జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్ రావు, పులి సత్యనారాయణ, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, భాషాబోయిన అశోక్, బండి నాగరాజు, మాలోత్ కోటి నా యక్, హెచ్ మధు, ఆవుల మధు, సందు ప్రభాకర్, సోమా వెంకటరెడ్డి, నిమ్మల మోహన్ రెడ్డి, చిట్యాల సుబ్బారెడ్డి, వాసుమల్ల వీరాస్వామి, కోడిపుంజులవాగు రాములు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ వారి ఆధ్వర్యంలో అయ్యప్ప దాస్ వారి సూచసిన మేరకు శబరిమల అయ్యప్ప స్వామి వారి మండల పడి పూజ మహోత్సవం

### సేవలు అందిస్తున్న మణుగూరు నివాసి సైదా బాబు నాయుడు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 26 :**అయ్యప్ప స్వామి అలంకరణలో భాగమైన బంగారు అంగీ (తపడం) ఊరేగింపుతో నీలకల్ శివ మహాదేవ టెంపుల్ కు రావడం దానిలో భాగంగా ఏ బి ఏ పి తరుపున నూతన వస్త్రం, పండ్లు నీలకల్ శివ మహాదేవ టెంపుల్ శ్రీ శ్రీకుట్టన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వారికీ అందచేయడం జరిగింది. మరియు శ్రీకుట్టన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వారికీ ఏ బి ఏ పి తరుపున సిరిసేటి రాజేష్ గౌడ్ నేషనల్ సెక్రటరీ మణి స్వామి తమిళనాడు స్టేట్ పి ఆర్ ఓ వారిని సత్కరించి వారికీ డైరీ క్యాలెండర్ అందచేయడం జరిగింది. మరియు అయ్యప్ప స్వామి బంగారు అంగీ (తపడం) ఊరేగింపులో పాల్గొనడం కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప భక్తులకు ఏ బి ఏ పి వారు అందించిన పండ్లను ప్రసాదంగా అందరికి అందిచడం జరిగింది.

# నూరేళ్లుగా జనం గుండెల్లో సిపిఐది మహోన్నత స్థానం కార్మిక, కర్షక, బలహీన వర్గాలకు ఎర్రనే అండ

**ఆధునిక భారతదేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర**
**దోపిడీ లేని సమాజ నిర్మాణమే సిపిఐ అంతిమ లక్ష్యం**
**దేశ భవితకు కమ్యూనిజమే మార్గం**
**ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానే**
**సిపిఐ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి కావాలి**
**సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**కొత్తగూడెంలో ఘనంగా సిపిఐ శతవార్షికోత్సవాలు**
**జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన..ఎరుపెక్కిన కొత్తగూడెం**
**జిల్లా వ్యాపితంగా 28 కేంద్రాల్లో ర్యాలీలు..ప్రారంభమైన శత వర్సికోత్సావాలు**








**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 26 :**కొత్తగూడెం బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, నూరేళ్ళ పార్టీగా జనం గుండెల్లో సిపిఐ మహోన్నత స్తానం సంపాదించుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శతవార్షి కోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూ డెంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వనించారు. కూలీలైన్ సూర్యోదయ పాఠశాల సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరుకు చేరుకుంది. ప్రదర్శన అగ్రభాగాన రెడ్ షర్ట్ వాలంటీర్లు వంద జెండాలతో కవాతు నిర్వహించారు. నాలుగు మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తల్లో ఎర్ర జెండాలతో ప్రదర్శనలో పాల్గొనడంతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. పోస్టాఫీసు సెంటరులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐని మొగ్గలోనే తుంచివేయాలని అనేక కుట్రలు పన్నినా ప్రజాబలంతో కుట్రలను ఎదురించి నాటి నుంచి నేటివరకు అజేయంగా నిలిచిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కూడు, నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కులకోసం, ప్రజాస్వామ్య రక్షణకోసం, బాలాజీనా వర్గాల సంక్షేమంకోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో కులపీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ విస్తృతంగా కొనసాగుతోందని, కార్పొరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూఉద్యమాలకు ఊపిరి పోస్తూ దోపిడి లేని సమాజ నిర్మాణంకోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందన్నారు. ప్రజా పోరాటాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానేనని, నాటి స్వతంత్ర పోరాటం మొదలు,తెలంగాణ విలీనంకోసం, స్వేచ్ఛాయుత తెలంగాణ కోసం, కార్మిక, కర్షక, పేదవర్గాల సంక్షేమంకోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు. వందేళ్లుగా సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి అని, మరో వందేళ్లైనా సిపిఐ ప్రజలపక్షం వీడబోమన్నారు. సిపిఐ శతవసంతాలను పురస్కరించుకొని జిల్లా వ్యాపితంగా 28 కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఉత్సావాలను ప్రారంభించడం జరిగిందని, 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో ఉత్సవాల ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, దమ్మాలపాటి శేషయ్య, ఉదయ్ భాస్కర్,భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్,యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, నేరెళ్ల శ్రీనివాస్, సత్యనారాయణాచారి, దుర్గ, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం 50వ వార్షికోత్సవ సందర్భంగా

**భద్రాచలంలో మొదటి జాతీయ సెమినార్ పోదేం.వీరయ్య ఎక్స్ ఎమ్మెల్యే మరియు తెలంగాణ రాష్ట్ర అడవి అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ప్రారంభించినారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 26 :**భద్రాచలం ఈ సెమినారుకు శ్రీ చందా లింగయ్య దొర జాతీయ ఆదివాసి సంఘాల చైర్మన్ అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో శ్రీ పోదేం.వీరయ్య మాట్లాడుతూ ఈ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం 1974 సంవత్సరంలో స్థాపించడం జరిగినది ఈ సంఘంలో వీరయ్య అను నేను ఈ సంఘంలో కూడా పనిచేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అనేక ఆదివాసి అభివృద్ధి పనులతో పాటు వారి ఉనికి కోసం నేను ఎమ్మెల్యే అయ్యేంతవరకు కృషి చేసినాను ఈ సంఘ కార్యక్రమాలు ముందుకు తీసుకొని పోయి,ఆదివాసులకు అండగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో శ్రీ చందా లింగయ్య దొర మరియు పాయం సత్యనారాయణ గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు( తెలంగాణ ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ ) ఈసం. సారయ్య దొర ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ, శ్రీమతి డి ఝాన్సీ రాణి జాతీయ ఆదివాసి మహిళ నాయకురాలు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ నాయకులు శ్రీ చౌదరి లక్ష్మణరావు తెలంగాణ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్, తుడు దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్, రిటైడ్ జిసిసి ఆర్ఎం చిడం జంగు గారు, తెలంగాణ ఏ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు రిటైర్డ్ పిపి తాటి వెంకటేశ్వర్లు తెలంగాణ ఆదివాసి అడ్వకేట్స్ ఫోరం కన్వీనర్ చీమల నర్సిరావు ఆదివాసి అడ్వకేట్స్ ఫోర్ కోఆర్డినేటర్ అర్రెమ్. పాపారావు తదితరులు మాట్లాడం జరిగినది. శ్రీ చందా లింగయ్య దొరగారు మాట్లాడుతూ సెమినార్ ఉద్దేశం పై వివరణ ఇస్తూ ఈ క్రింద తెలిపిన ఆదివాసి జాతీయ విధానంపై 12 సూత్రాలను విడుదల చేయడం జరిగినది.1 జెల్ ( నేటి ప్రాజెక్టుల పారుదల ముంపు ప్రాంతాల నష్టపరిహార విధానం) 2.జంగిల్( అడవి సంపద,సామాజిక అడవులు పోడు భూములు, అడవిలో ఖనిజ సంపద, జంతువు, క్రూర మృగము, ఆవశ్యకత,అడవి సంరక్షణ, గిరిజన హక్కులపై చర్చ) 3. జమీన్( భూమి అభివృద్ధి, భూమి పంపిణీ,భూమి పట్టాలు, బినామీ పట్టాలు, భూభారతి, భూ ఆక్రమణ, భూగర్భ వనరులు,సహజ వనరులు,భూమి రక్షణ, చట్టాలపై చర్చ ) తోపాటు 12 అంశాలు ఎజెండా విడుదల చేయడం జరిగినది.

# ఇండ్ల విక్రయాలు తగ్గినా.. 21 శాతం పెరిగిన ధరలు..ఇవీ కారణాలు..!

**హైదరాబాద్ :** ప్రతి ఒక్కరికీ సొంతింటి కల ఉంటుంది. కరోనా మహమ్మారి తర్వాత స్పేసియస్‌గా ఉండే ఇండ్లకు ప్రాధాన్యం ఏర్పడింది. గతేడాదితో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాల్లో మిశ్రమ ధోరణి కనిపిస్తోంది. ఇండ్ల విక్రయాలు తగ్గినా.. వాటి విలువ మాత్రం పెరిగిందని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ చైర్మన్ అనూజ్ పూరి పేర్కొన్నారు. దేశంలోని ఏడు ప్రధాన నగరాల పరిధిలో 2023తో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాలు నాలుగు శాతం తగ్గాయి. కొత్త వెంచర్లు దాదాపు 4.6 లక్షల యూనిట్లు తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో 2023తో పోలిస్తే ఇండ్ల విలువ 16 శాతం పెరిగి రూ.5.68 లక్షల కోట్లకు చేరుకున్నదని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ తెలిపింది. ఏడు నగరాల పరిధిలో ఇండ్ల ధరలు సగటున 21 శాతం పెరిగాయి. భూమి ధరలు, కార్మికులు, భవన నిర్మాణ సామగ్రి ధరలు పెరగడం వల్లే ఇండ్ల ధరలు పెరిగాయని అనరాక్ వెల్లడించింది.రెగ్యులేటరీ సంస్థల ఆమోదం, సార్వత్రిక ఎన్నికలు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో ఇండ్ల విక్రయాలతోపాటు కొత్త వెంచర్ల ప్రారంభం కూడా తగ్గుముఖం పట్టిందని అనరాక్ పేర్కొంది. ఇబ్బందుల మాటెలా ఉన్నా, ఇండ్ల ధరలు పెరిగాయని పేర్కొంది. 2023తో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాలు 4,76,530 యూనిట్ల నుంచి 4,59,650 ఇండ్ల



(స్వల్పంగా నాలుగు శాతానికి) కు పడిపోయాయి. విక్రయించిన ఇండ్ల విలువ రూపేణా 2023లో రూ.4.88 లక్షల కోట్లు ఉంటే.. ఈ ఏడాది ఇండ్ల విక్రయాల విలువ రూ.5.68 లక్షల కోట్లు.దేశ రాజధాని ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో ఇండ్ల విక్రయాలు ఆరు శాతం తగ్గాయి. 2023లో 65,625 యూనిట్లు విక్రయిస్తే, ఈ ఏడాది 61,900 యూనిట్లకు పరిమితం అయ్యాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్) పరిధిలో ఇండ్ల విక్రయాలు ఒక్కశాతం పెరిగి 1,53,870 యూనిట్ల నుంచి 1,55,335 యూనిట్లకు చేరుకున్నాయి. బెంగళూరులోనూ ఇండ్ల సేల్స్ రెండు శాతం పెరిగాయి. 2023లో 63,980 యూనిట్ల నుంచి 65,230 యూనిట్లకు పుంజుకున్నాయి. పుణెలో ఆరు శాతం తగ్గాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలో ఇండ్ల విక్రయాలు ఐదు శాతం పడిపోయి 86,689 నుంచి 81,090 యూనిట్లకు చేరుకున్నాయి. 2023లో 61,715 యూనిట్ల నుంచి 58,540 యూనిట్లకు పరిమితం అయ్యాయి. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై పరిధిలో ఏకంగా 11 శాతం సేల్స్ పడిపోయాయి. 2023లో 21,630 యూనిట్ల నుంచి 19,220 యూనిట్లకు చేరుకున్నాయి. కోల్ కతాలో 20 శాతం తగ్గి 23,030 ఇండ్ల నుంచి 18,335 ఇండ్లకు పడిపోయాయి.

## దేవాజిగూడ నూతన గ్రామ పంచాయతీ వ్యతిరేకిస్తున్న జెండా గూడా గ్రామ ప్రజలు



**కొమరం భీం జిల్లా, దహేగాం : డిసెంబర్ 26,** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం దహెగాం మండలంలోని జెండాగూడ గ్రామానికి చెందిన దళితులు దేవాజిగూడ గ్రామపంచాయతీలో తమ గ్రామాన్ని విలీనం చేయడం వ్యతిరేకిస్తున్నారు. దేవాజి గూడను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి, తమ గ్రామాన్ని ఆ గ్రామంలో విలీనం చేయడం తగదని, అధికారులు వెంటనే ఆ విలీనాన్ని నిలిపివేయాలని, జెండాగూడా దళితులు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు..

## దోపిడీ.. పీడనలు లేని సమ సమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



**గరిడేపల్లి : డిసెంబర్ 26, :** దోపిడీ.. పీడనలు,ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం నిర్మించడమే సిపిఐ లక్ష్యం అని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండలం లోని అనేక గ్రామాలలో ఈ రోజు సిపిఐ ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారం కోసం, ఓట్ల కోసం, సీట్ల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేయటం వలెనే, అధికారం లేకున్నా వంద వసంతాలను పూర్తి చేసుకోవటం జరిగిందని ఆయన అన్నారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ వెలిసి నేడు వందవ సంవత్సరం లో అడిగిడుచున్న సందర్భంగా ఈ నెల 30 వ తారీఖున నల్గొండ ఎన్జి కాలేజీ మైదానం లో జరిగే వంద సంవత్సరాల కమ్యూనిస్టు సభకు వేల సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పంగ గోవిందా, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, ద్రైద ఏసుపాదం, మాతంగి ప్రకాశం, మెండే లింగరాజు,ఈదా సైదులు, పీరయ్య, నందిపాటి కసయ్య, ముండ్ల కోటయ్య,వెంకన్న,ఆకుల శ్రీను, చింతల వీరబాబు, కొత్త అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రె గ్యులరైజ్ చేయాలి



**వరంగల్: డిసెంబర్ 26. :** సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిఈ కార్యక్రమంలో సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఏకశిలా పార్కు వద్ద గత 21 రోజుల నుండి నిరావధిక సమ్మె చేస్తున్న శిబిరం వద్దకు పోయి వరంగల్ సిఐటియు జిల్లా కమిటీ నుండి మద్దతు తెలుపుతూ గత 18 సంవత్సరాల నుండి విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను చాలీచాలని అతి తక్కువ వేతనాలతో ?7,000 నుండి పని చేస్తున్నారు. తెలంగాణ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

సమగ్ర శిక్షణ ఉద్యోగులందరికీ విద్యా శాఖలో విలనం చేసి రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి భద్రత కూడిన పే స్కేల్ ఇవ్వాలని మరియు ప్రతి ఉద్యోగికి ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు కల్పించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలు పనిచేస్తున్న ఉద్యోగులను వారి శ్రమను గుర్తించి రెగ్యులరైజ్ తక్షణమే సమ్మెను వివరింపజేసి మీరు హామీ ఇచ్చిన డిమాండ్లను పరిష్కరించాలని రామస్వామి కోరారు. లేదా వారి పోరాటానికి వరంగల్ జిల్లా సీఐటీయూ జిల్లా కమిటీ తరఫున ముందుండి పోరాటం చేశామని అన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ విలీనం నూతన సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు మేనేజర్ సిద్ధార్థ



**నేరేడుచర్ల : డిసెంబర్ 26, :**

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ బ్యాంక్ విలీనం అవుతున్నాయని నూతన సంవత్సరం నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సిద్ధార్థ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నేరేడుచర్ల లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల విలీనంలో భాగంగా ఒకే రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఏర్పాటులో భాగంగా నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతికపరంగా మార్పుల కోసం ఈనెల 28 నుండి 30 వరకు బ్యాంకు సేవలను నిలిపివేయునట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇకనుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు జరుగుతుందన్నారు.ఈ మార్పులో భాగంగా తెలంగాణలోని 493 బ్రాంచీలు 9 రీజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు అత్యవసర సేవలను ఈనెల 27 వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకుకు సంబంధించి ఖాతాదారులకు ఏమైనా సందేహాలు ఉంటే బ్యాంకులో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ శంకర్,క్యాషియర్ వెంకటేశ్వర్లు,ఆఫీస్ అటెండ్ వై సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి,,జాగరణ చేస్తున్న ప్రజలు

**భయభ్రాంతులకు గురివుతున్న కొమురం భీమ్ జిల్లా కాగజ్నగర్ ఫారెస్ట్ కారిడార్లోనే 8 పులుల సంచారం నాలుగు ఆడ, రెండు మగ పులుల వలస ధ్రువీకరించిన రాష్ట్ర అటవీశాఖ**



**కాగజ్ నగర్:డిసెంబర్ 26,**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎనిమిది పులులు సంచరిస్తున్నాయన్న సమా చారం.ఆ జిల్లా ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మూడు నెలలుగా జిల్లాలో విస్తృతంగా సంచరించిన పులులు తాజాగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనే మకాం వేసినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. రాష్ట్ర అటవీ శాఖ పులుల సంచారం నేపథ్యంలో ఆ ప్రాం తాన్ని కాగజ్నగర్ కారిడార్గా నామకరణం చేశారు.

౦4 ఆడ, 2 మగ పులుల వలస..అటవీ జంతువుల సంరక్షణ నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ అడవులు పూర్తి సేఫ్ జోన్ గా అటవీ అధికారులు చెబుతున్నారు.ఇప్పటికే కవ్వాల్ అభయారణ్యం ఏర్పాటు చేసిన జాతీయ అటవీశాఖ ఆ ప్రాంతంలో పులుల సంరక్షణకు అనేక చర్యలు తీసు కుంటున్నది. మరోవైపు పక్కనే ఉన్న మహారాష్ట్ర నుంచి భారీగా పులుల వలస పెరిగింది. మహారాష్ట్రలో ఉన్న తడోబా, టైగర్ రిజర్వ్, తిప్పేశ్వర్,టైగర్ రిజర్వుల నుంచి పులుల వలస పెరిగింది. అటవీ అధికారుల నిర్ధారణ మేరకు నాలుగు ఆడ పులులు, రెండు మగ పులులు ఆదిలాబాద్ అడవుల్లో కి ప్రవేశించినట్లు చెబుతున్నారు. అయితే అటవీ అధికారులు విస్తృత తనిఖీల నేపథ్యంలో ఆదిలాబాద్ నిర్మల్ ప్రాంతంలో సంచరించిన పులులు అన్ని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోకి ప్రవేశించాయి. మొత్తంగా ఎనిమిది పులులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ ధ్రువీకరించింది.ఆందోళనలో రైతులు...

మొన్నటి దాకా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు పులులు మాత్రమే సంచారం చేస్తున్నాయన్న సమాచారం ఉండేది. అయితే తాజాగా 4 ఆడ , రెండు మగ పులులు మహారాష్ట్ర ప్రాంతానికి వలస రావడంతో పులుల సంఖ్య భారీగా పెరిగిపోయింది. గతం లోనే బాలికను కబలించిన పులి పలుచోట్ల దాడులు కూడా చేసింది. ఇద్దరు వ్యక్తులను దారుణంగా గాయ పరిచింది. అలాగే పలుచోట్ల పశువులపై దాడులు చేసి పులులు సంహారం చేశాయి. తాజాగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఏకంగా ఎనిమిది పులులు సంచరించడం, అటవీ శాఖ కాగజ్ నగర్ ప్రాంతాన్ని పులుల కారిడార్ గా ప్రకటించడంతో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## కాగజ్ నగర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం నిధుల కొరకు ఎమ్మెల్సీ దండేవిటల్ కుప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల వినతి పత్రం



**కాగజ్ నగర్ :డిసెంబర్ 26**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్నగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రింట్, మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ను కలిసి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ నిధుల కోసం అభ్యర్థించగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కాగజ్ నగర్ పట్టణ మున్సిపాలిటీకి ప్రెస్ క్లబ్ లేకపోవడం చాలా బాధాకరమన్నారు.భవన నిర్మాణం కోసం నిధులు సమకూర్చే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వొద్నలా వెంకన్న, రతన్ ఈర్ల సతీష్,నవకాంత్ అహ్మద్ పాషా, నిరంజన్ మమ్మద్ ఫయాజుద్దీన్ పాల్గొన్నారు..

## సుబ్రత్ శుభ సర్కార్ మక్క పంటను ధ్వంసం చేసిన అటవీ పందులు



**సిర్పూర్ టౌన్ డిసెంబర్ 26** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని లక్మంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక బెంగాలీ క్యాంపు నివాసి శుభ్రత సర్దార్ కు చెందిన నాలుగు ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో మక్క పంటను వేశారు. అందులోంచి రెండు ఎకరాల మొక్క పంటను అడవి పందులు పూర్తిగా ధ్వంసం చేసి నష్టం చేశాయని అన్నారు.వ్యవసాయంపై ఆధారపడి రాత్రనక పగలనక కష్టం చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇంత కష్టపడి వేసిన మక్కా పంట చెట్లను వెయ్యి అడవి పందులు సమూహంగా వచ్చి ధ్వంసం చేశాయని, 40 లక్షల నష్టం వాటిల్లిందని అటవీ శాఖ అధికారులు స్పందించి, వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, నష్టపరిహారం చెల్లించాలని, జిల్లా అధికారులను మండల అధికారులను కోరారు.

## ఆర్థిక అక్షరాస్యత తప్పనిసరి, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**చెన్నారావుపేట ఎస్.బి.ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్, పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీకృష్ణ, వెంకటరామ్**

**చెన్నారావుపేట:26 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కరచారి,చెన్నారావుపేట ఎస్.బి.ఐ.బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్, పోలీస్ కానిస్టేబుల్స్







శ్రీకృష్ణ, వెంకటరామ్ హాజరయ్యారు.భా స్కరచారి మాట్లాడుతూ: అందరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్ మరియు ప్రభుత్వం పథకాల గురించి వివరిం చారు. అనంతరం చెన్నారావుపేట ఎస్.బి.ఐ. బ్రాంచ్ మేనేజర్ మోహన్ కాంత్, పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీకృష్ణ, వెంకటరామ్ మాట్లా డుతు:సైబర్ మోసాల పట్ల ఖాతాదా రులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని, బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి జడ్.పి.టి.సి జున్నుతాల రాంరెడ్డి, ఎస్.బి.ఐ.లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కల్లెపు గణేష్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, మహిళా సంఘ ప్రతినిధులు వి.ఓ.లు మమత, సరోజ, యమున, స్పందన మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ వేడుకలు చెన్నారావుపేట కమ్యూనిస్టు కంచుకోట జిల్లా కమిటీ సభ్యుడు గుంపెల్లీ మునేశ్వర్



**చెన్నారావుపేట:26డిసెంబర్**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రలో అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ ఆవి ర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు గుంపెల్లీ మునేశ్వర్ మాట్లా డుతూ:దేశంలో పార్టీ అభివృద్ధి కోసం పోరాటం చేసిన త్యాగధనుల పోరాట స్ఫూర్తిని మనం మర వకుండా పోరాటాలు చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపి మండల ప్రధాన కార్యదర్శి పత్తి అనంత్ రెడ్డి, సి.పి.ఐ మండల సహాయ కార్య దర్శి నర్సింహా, మండల కమీటి సభ్యులు కూతురు దామోదరరెడ్డి, గట్ల కృష్ణ, ముదురు కట్టయ్య, జన్ను సమ్మయ్య, బొంత కొమురయ్య, కేశలు, హమాలీ సంఘము కార్మికులు పాల్గొన్నారు.

## పోరాటాల చరిత్ర సిపిఐ దిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

**సూర్యాపేట : డిసెంబర్ 26, :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ1925 డిసెంబర్ 26న భారతదేశంలో,కాన్పూర్లో,ఎందరో మేధావుల చే కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిష్కరించ బడిందని అన్నారు.100 వ వార్షకోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో సిపిఐ జెండా ను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 ఆవిర్భవించిన సిపిఐ, భారతదేశ స్వతంత్రం కొరకు, బ్రిటిష్ సామ్రాజ్య వాదులను, తరిమి కొట్టేందుకు, స్వతంత్ర పోరాటంలో, ముందుండి పోరాడిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి, నిజాం నవాబును, ఈ దేశం నుండి పార దోలి,



ఎన్నో గ్రామాలకు, విముక్తి కల్పించి, 10 లక్షల ఎకరాల భూమిని, పేదలకు పంచిన ఘనమైన చరిత్ర, సిపిఐ కి ఉందని, ఆనాటి నుండి నేటి వరకు, కార్మికులు, కర్షకులు, పేదల పక్షాన,నిరంతరం 99 సంవత్సరాలుగా పోరాటం కొనసాగిస్తున్న ఏకైక పార్టీ, సిపిఐ ని, ఈ సందర్భంగా కొనియాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో, సిపిఐ ముందుండి,పోరాటాల ద్వారా, తెలంగాణ సాధించేందుకు, కృషి చేసిందని అన్నారు జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూభారతదేశంలో వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, గుగులోత్ రాజారాం, ఉప్పునూతల కోటమ్మ, నిమ్మల ప్రభాకర్, రామ్ రెడ్డి , పెన్గ్రా కృష్ణ, ఎడెల్లి శ్రీకాంత్, ఎండి పాషా, దంతాల పద్మ రేఖ, కప్పల రాము, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, వెంకట్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.79 వేలకు చేరువలో బంగారం..!



**హైదరాబాద్ :**దేశ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.250 పెరిగి రూ.78, 850లకు చేరుకున్నది. మంగళవారం తులం బంగారం ధర రూ.78,600 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర వరుసగా మూడో సెషన్ లోనూ రూ.300 వృద్ధి చెంది రూ. 90,800లకు చేరుకుంది. మంగళవారం కిలో వెండి ధర రూ.90,500 వద్ద ముగిసింది. ఇక గురువారం 99.5 శాతం స్వచ్ఛత గత బంగారం తులం ధర రూ.250 పెరిగి రూ.78,450లకు చేరుకుంది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.442 వృద్ధితో రూ.76,712 వద్ద స్థిర పడింది. మార్చి వెండి డెలివరీ కిలో ధర రూ.343 పెరిగి రూ.89,669లకు చేరుకున్నది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ లో ఔన్స్ బంగారం ధర 9.10 డాలర్లు పుంజుకుని 2664.60 డాలర్లకు చేరుకున్నది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 30.34 డాలర్లు పలికింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రశ్నిస్తే కేసులా...?



- ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం
- నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడమేంటి?
- రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది
- బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, బీఆర్ఎస్ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్

**డిసెంబర్ 26 సిద్దిపేట :**



ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ఏంటని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, బీఆర్ఎస్ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెడ్డి యాదగిరి, చిన్నకోడూరులో కాముని శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. 14 సంవత్సరాల ఉద్యమ కాలంలో విద్యార్థి నేతగా ఎన్నో ఉద్యమాలు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వంలో కమిషన్ చైర్మన్ గా పని చేసిన వ్యక్తినే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంట్లోకి పోలీసులు ప్రవేశించి అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు.

ఎన్ని అరెస్టు చేసిన ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన ప్రభుత్వంపై బీఎఆర్ఎస్ పోరాటం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, సిద్దిపేట పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్ కర్రోళ్ల సతీశ్,రంగు చింటు గౌడ్, సుందు పర్శరాములు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ములకల కనకరాజు,జంగిటి శ్రీనివాస్,కాముని ఉమేశ్ చంద్ర,కొండం రవీందర్ రెడ్డి,ఇట్టబోయిన శ్రీనివాస్,మహేశ్,లింగం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తేజ్ కు మెరుగైన వైద్యం అందించాలి




- తొక్కిసలాటలో రేవతి మృతి చెందడం బాధాకరం
- గురుకుల విద్యార్థుల మృతి పై సీఎం స్పందించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- కిమ్స్ లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

**డిసెంబర్ 26 సిద్దిపేట :**




తొక్కిసలాటలో గాయపడిన శ్రీ తేజ్ కోలుకుంటున్నాడని,ఆయనకి మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి హరీశ్ రావు వైద్యులను కోరారు. సంధ్యా థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు గురువారం సాయంత్రం పరామర్శించారు. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌ను పలుకరించి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నామని కిమ్స్ వైద్యులు చెప్పారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆ భవగవంతుడిని ప్రార్థిస్తున్నానని, రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలన్నారు. సినిమా వాళ్లను భయపెట్టి సీఎం రేవంత్ మంచి చేసుకోకూడదని, ఈ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని, గురుకులాల్లో మృతి చెందిన పిల్లల కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ ఇంత వరకు పరామర్శించలేదన్నారు. ఓ సర్పంచ్ ఆత్మహత్యకు కారకుడైన సీఎం సోదరుడిని ఎందుకు అరెస్టు చేయలేదని, చట్టం అనేది అందరికీ సమానంగా ఉండాలన్నారు. ప్రేమానురాగాలతో మనుషులు గెలవాలి కానీ భయాందోళనలు సృష్టించి కాదని,రాష్ట్రానికి మంచి జరిగితే అందరం హర్షించాలన్నారు.

# వైభవంగా స్వాతి నక్షత్ర ఉత్సవం





- పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో నిర్వహణ
- నవ కళశ అభిషేకం.. సుదర్శన నారసింహ హోమం
- భక్తులకు అన్న ప్రసాద వితరణ

**డిసెంబర్ 26 సిద్దిపేట :**


సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది. పుల్లూరు బండపై ముందుగా స్వయంభూ నరసింహ స్వామి మూర్తికి దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణమాచార్య, విజయ్, జయంత్ సాయి, కలకుంట్ల నచికేత, విజయ్ కుమార్, ప్రద్యుమ్న ల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవకళష అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహ హోమం వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకుడు కలకుంట్ల రంగాచారి మాట్లాడుతూ ప్రతి నెలా చివరి వారం లో స్వాతి నక్షత్ర ఉత్సవం జరుగుతుందన్నారు. అభిషేకం, నరసింహ హోమం లో దంపతులు ఎవరైనా కూర్చోవచ్చునని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామ నాయకుడు ఒగ్గు మురళి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఐత నాగరాజు దంపతులు,పుల్లూరు గ్రామ నాయకులు ఒగ్గు మురళి, సుధాకర్ ముదిరాజ్, జీకుర పరమేశ్వర్, గ్రామ నాయకులు సిద్దిపేట, పుల్లూరు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- నలుగురి అరెస్టు
- నాలుగు మొబైల్స్, రూ. 2 వేల నగదు స్వాధీనం
- మర్పడగలో బెల్ట్ షాపు నడుపుతున్న వ్యక్తి అరెస్టు
- సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్



**డిసెంబర్ 26 సిద్దిపేట :**



పేకాట స్థావరంపై సిద్దిపేట త్రీ టౌన్, టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేసి నలుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటన మర్పడగలో గురువారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యా సాగర్ కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించారు. మర్పడగ లోని దుర్గసాయి షాపులో అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తూ పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. నమ్మదగిన సమాచారం ప్రకారం పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు దాడి చేశామన్నారు. పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు మొబైల్స్, రూ. 2,230 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 11.62 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట త్రీ టౌన్ లో కేసు నమోదు చేసుకుని పరిశోధన ప్రారంభించారు. అనంతరం టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ సీఐ మాట్లాడుతూ పేకాట, జూదం వంటి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100, లేదా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు 8712667445, 8712667446, 8712667447 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఘనంగా పంచముఖ హనుమాన్ వార్షికోత్సవం

## - అన్నదాన కార్యక్రమం



**నంగునూరు, డిసెంబర్ 26** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గురువారం రోజున పంచముఖ హనుమాన్ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున స్వామి వారికి ప్రత్యేక పూజలు, పాలాభిషేకం నిర్వహించారు. గ్రామ ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు గుంటిపల్లి శ్రీనివాస్, మెతుకు భాస్కర్ రెడ్డి, నాగుల గోపిబాలకృష్ణ, సదానందం, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పతంగి కోసం వెళ్లి...
# చెరువులో మునిగి మృతి

- సిద్దిపేట పట్టణంలో ఘటన
- ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం
- వన్ టౌన్ సీఐ వాసుదేవరావు



**డిసెంబర్ 26 సిద్దిపేట :**

స్నేహితులతో కలిసి ఆడుకుంటానని చెప్పి ఇంట్లో నుండి బయటకు వెళ్లిన బాలుడు చెరువులో శవమై తేలిన ఘటన సిద్దిపేట పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. సిద్దిపేట వన్ టౌన్ సీఐ వాసుదేవరావు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లెపు లింగం, పద్మ దంపతులు తమ కుటుంబంతో కలిసి పట్టణంలోని లెక్చరర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు అల్లెపు తేజకుమార్ (11) ఐదవ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 24న మధ్యాహ్నం తేజకుమార్ స్నేహితులతో ఆడుకుంటానని ఇంట్లో వాళ్లకి చెప్పి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టపక్కల వెతికినా ఆచూకి లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వన్ టౌన్ సీఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ బాలుడి ఇంటి చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో వెతకగా, బాలుడిని స్నేహితులను ఆరా తీయగా పతంగి ఆడుకుంటూ వెళ్లాడని తెలిపారు. బీడీ కాలనీలోని మత్స్యవారి కుంట చెరువులో పతంగి కనిపించడంతో అనుమానంతో చెరువులో గాలించగా బాలుడి మృతదేహం గురువారం లభించింది. బాలుడు మృతి చెందిన విషయాన్ని కుటుంబ సభ్యులుగా తెలపగా మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు మృతి చెందింది తేజకుమార్‌గా గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఎర్రోల్ల శ్రీనివాస్ అరెస్టును
# తీవ్రంగా ఖండిస్తున్నాం



- బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్

**డిసెంబర్ 26 సిద్దిపేట :**

బడుగు బలహీన వర్గాల నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులతో అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. గురువారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక డైవర్షన్ రాజకీయాలు చేయడంలో భాగంగా పది రోజులకు ఒకరిని అరెస్టు చేసుకుంటూ డైవర్షన్ పాలిటిక్స్ కొనసాగిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం తెగించి పోరాడిన నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అని, అలాంటి నేతను అక్రమ కేసులతో అరెస్టు చేస్తే బెదిరే నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ కాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవికి వన్నె తెచ్చిన నేత డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అని అన్నారు. ఇకనైనా అక్రమ కేసులు, చిల్లర చేష్టలతో నాయకులను అరెస్టు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రశ్నించరని అనుకుంటున్నారేమో కానీ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకులు ముగ్ధుమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ గా
# పవన్ కుమార్

**డిసెంబర్ 26 సిద్దిపేట :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ గా చింతల పవన్ కుమార్ ఎన్నికయ్యారు. ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా గురువారం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక వసతి గృహాలలో సమస్యలు ఉన్నాయంటూ వాటిపై అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి సమస్య పరిష్కరించడానికి శ్రమిస్తానని ఆయన తెలియజేశారు. ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర శాఖ పెద్దలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## తెలంగాణ స్టేట్
## టెక్నికల్ కో- కన్వీనర్‌గా కార్తీక్

**/మేడ్చల్ మల్కాజిగిరి, ఉప్పల్, డిసెంబర్ 26:** సిద్దిపేటలో జరిగిన ABVP 43వ రాష్ట్ర మహాసభల్లో తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సెల్ కో కన్వీనర్ గా కార్తీక్ ని నియమించారు ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్లు పేరిట జరుగుతున్నటువంటి దోపిడిని అరికడతానని మరియు ప్రైవేట్ యూనివర్సిటీలో ఫీజు దోపిడీలనూ,అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ వలన ఎంతో మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఇబ్బందుల గురించి పోరాటం చేస్తారని ఇంజనీరింగ్ కళాశాలలో ABVP యొక్క ఆక్టివిటీ పెంచే విధంగా పనిచేస్తానని అన్నారు.

## సీఎంగా,హోంమంత్రి గా
# రేవంత్ రెడ్డి ఫెయిల్




- రాష్ట్రంలో నడుస్తోంది ఇందిరమ్మ రాజ్యమా? పోలీసుల రాజ్యమా?
- పిట్ట బెదిరింపులకు భయపడేది లేదు
- కుటుంబ సభ్యులకు సమాచారమివ్వకుండా శ్రీనును అరెస్టు చేయడం దుర్మార్గం
- మాజీ మంత్రి హరీశ్ రావు
- ఎక్స్ వేదికగా ఎర్రోళ్ల శ్రీను అక్రమ అరెస్టును ఖండించిన ఎమ్మెల్యే

**డిసెంబర్ 26 సిద్దిపేట :**

రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో సీఎంగా, హోంమంత్రి గా రేవంత్ రెడ్డి ఫెయిల్ అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టు ను ఖండిస్తూ ఎక్స్ వేదికగా గురువారం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా



ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు.ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు.ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు,అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు.తెలంగాణ సమాజమే కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## ఖనిలో ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాలు..

**గోదావరిఖని: డిసెంబర్ 26:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శత వార్షికోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని భాస్కరరావు భవన్లో సిపిఐ నగర కార్యదర్శి కె కనకరాజ్, ప్రధాన చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. నగర కార్యదర్శి కే.కనక రాజ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కే.స్వామి లు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో నగర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు ప్రజా పోరాటంలో అలుపెరుగని పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. స్వతంత్రానికి పూర్వం ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిందని నాటి స్వతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ పోరాటం వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఐదు డివిజన్లో నుండి సిపిఐ బరిలో నిలుస్తుందని ప్రజలు ఆదరించి ఐదు డివిజన్లోనికి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో వివిధ చోట్ల జరిగిన కార్యక్రమాలలో ఎస్సీ డబ్ల్యూ బ్రాంచి కార్యదర్శి ఆరేల్లి పోషం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య , మడికొండ ఓదేమ్మ, మాటెటి శంకర్ , మార్కపురి సూర్య, టీ.రమేష్ కుమార్, పడాల కనకరాజు, రేణికుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్, సిరిసిల్ల మల్లేష్ ,రేణుక,తిరుమల, బోడగుంట కనకయ్య గంగారపు చంద్రయ్య, జగన్, అబ్ధుల్ కరీం, ఆసాల నవీన్, రాజమ్మ, విజయ, నర్మద సంబోదు కొమరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటల్ బిహారీ వాజపేయి 100వ జన్మదినోత్సవం

**బోడుప్పల్, డిసెంబర్ 26:** బోడుప్పల్ శ్రీ సాయి నగర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒక్కరైనా, భారత రత్న, మాజీ ప్రధాని కీర్తిశేషులు శ్రీ ఆటల్ బిహారీ వాజపేయి గారి 100వ జన్మదినోత్సవం సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ రూరల్ జిల్లా ఇన్చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, మరియు మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కూరపాటి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్, బిజెపి నాయకులు మణిపాల పురుషోత్తం, గొల్లపూడి శ్రీనివాస్, కరుణాకర్, తిరుమలేష్, సతీష్, నర్సింగ్ రావు, మరియు వివిధ కాలనీవాసులు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని

## రామగుండంలో అరాచక పాలన నడుస్తుంది... షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్

**గోదావరిఖని: డిసెంబర్ 26:** న్యాయస్థానాల ఆదేశాలపై ఇక్కడ గౌరవం లేదు.. అక్రమార్కులకు అండగా అధికారుల ప్రజాపాలన..!గోదావరిఖని ఓల్డ్ అశోక టాకీస్ పై హైకోర్టు న్యాయస్థానం నాకు నా యొక్క 150ఐ250స్థలంలోస్టేటస్కో ఆర్డరు ఇచ్చిందని సింగరేణి నుండి లీజు తీసుకున్నానని వేముల అశోక్ పేర్కొన్నారు. ఆ స్థలంలో కొందరు అక్రమంగా చొరబడి అక్కడ ఉన్న వృక్షాలను తెగ్గొట్టి ఆ స్థలాన్ని జెసిబి బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేపించారన్నారు. అటు సింగరేణి, రెవెన్యూ, మునిసిపల్ వారు కాకుండా ఇతరులు ఆ ప్రదేశంలోకి దౌర్జన్యంగా చొరబడి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అశోక్ ఆరోపించారు. ఇదేనా ప్రజా పాలన అంటే..ఇలాంటి వ్యక్తుల అరాచకాలను ప్రజలందరూ ఖండించాలని కోరారు. ఈ మేరకు గురువారం తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ ఓల్డ్ అశోక టాకీస్ కూల్చివేతలను సందర్శించి బాధిత నటుడు వేముల అశోక్ ను పరామర్శించారు. వారు మాట్లాడుతూ, మల్టీప్లెక్స్ కడదామని ముందుకు వచ్చిన అశోకకు సహకరించకుండా కబ్జా చేయాలనే దూరాలోచనతో ఈ థియేటర్ను కూల్చివేయడం, కుట్ర పూరితంగా కూలర్ షాపును కుల్చివేయడడాన్ని ప్రజా పాలన అంటారా..? అరాచక పాలన అంటారా అని ప్రశ్నించారు. పాలకులు, అధికారులు ప్రజలకి ఉన్న ఇబ్బందుల ను తొలగించాలి తప్ప, మరిన్ని ఇబ్బందులు సృష్టించి, ఆర్థికంగా నష్టం చేయడం, వికృత చేష్టలతో సమానమని, ఇలాంటి పాలనను చూసి, ప్రజలు విస్తుబోతున్నారని, న్యాయస్థానాలపై గౌరవంతో అశోక్ కు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు బాడుకోలు దేవేందర్ రెడ్డి, నాయకులు గన్నవరం సుదర్శన్ ,మడుపు శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, జవాజి సునీత, తాడూరి మధుకర్, శ్రీ రామోజీ మధు ,విశ్వజ్ఞచారి, కొమ్మ కుమార్,కొల్లూరి ప్రసాద్.

# భారత గడ్డ పై కమ్మునిస్టు పార్టీకి వందేడ్లు



**గార్ల :డిసెంబర్ 26,:**భారత కమ్యునిస్టు పార్టీ100 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవ వేడుకలు గార్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, స్తానిక నెహ్రు సెంటర్లో సిపిఐ సీనియర్ నాయకులు పోతుల నర్సింహారావు జెండా ఎంగరవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ ముక్యతిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం గడ్డపై సిపిఐ కి వందేడ్లు అని అన్నారుఈ 100 సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించింది.కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (సిపిఐ) పార్టీ 1925 చివరలో కాన్పూర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడింది.భారతదేశములో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించిన వ్యక్తులు ఎం. ఎన్. రాయ్, ఎవెలిన్ రాయ్-ట్రెంట్, అబాని ముఖర్జీ, రోసా ఫిటింగోవ్, మహ్మద్ అలీ, మొహమ్మద్ షఫీక్ సి .పి.ఐ పార్టీ యొక్క కార్యక్రమాన్ని భారతదేశ పరిస్థితులకు తగినట్లుగా రూపొందించాలని నిర్ణయించారు.నాటి స్వతంత్ర ఉద్యమం కానుంచి నేటి తెలంగాణ ఉద్యమం వరకుబ్రిటిష్ వాడితో దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ నాటి నైజాంలకు రజాకార్లకువ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.ఎన్ని శిరస్సులు నేలరాలిన కమ్యూనిజం ఉదయించెనో కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలే కంచుకోటలు నాయకులే ప్రజాదరణ అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో, పదవులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం పేద వాడికి అండగా కార్మిక ,కర్షక ,విద్యార్థి ,యువజన ,మహిళా ఉద్యోగ , ఉపాధ్యాయ , రచయితలు ,కళలు , కళారంగం , శాస్త్ర సాంకేతిక రంగాలు , పత్రికా మీడియా రంగాలు ఏర్పాటు చేసి దేశ అభివృద్ధిలో దేశ ప్రజల సంక్షేమంలో సిపిఐ పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ రోజుల్లో ప్రజలు అందరూ దేశం లో భరోసా గా జీవిస్తున్నారు అంటే కమ్యూనిస్టు లు అందించిన ప్రజా చైతన్యం అని అన్నా రు.ఈ దేశంలో వందేడ్ల చరిత్రలో కమ్యునిస్టు పార్టీ లేకుండా ఏ ఉద్యమం జరగలేదన్నారు. ఎప్పటికైనా సమ సమాజం స్థా పన సోషలిజం ఇండియా లో అమలు కోసం సిపిఐ ఉద్య మిస్తుంది అని అన్నారు. పెట్టుబడి దారి సామ్రాజ్యం లో కమ్యూనిస్టు లకు కొద్దిగా ఒడి దిడుకులు అవాంతరాలు కన్పి ంచిన అంతిమ ఫలితం సోషలిజమే ప్రజలకు ప్రతా ్యన్మాయం అని అన్నారు.ఈ కార్యక్రంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్,దూపాటి జనార్ధన్, మాగం లోకేష్, గుగులోత్ సక్కు, నాగరాజు, నాగేష్, వెంకట నర్సమ్మ, భిక్షం, వెంకన్న, ఎల్లంకి సరిత,పిచ్చయ్య, శ్రీను, మేకపోతుల వెంకన్న, మాగం రమేష్, సుదాకర్ రెడ్డి,సంగం వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా గిఫ్ట్ ల పంపిణీ ఇవాంజెలిస్ట్ సర్వారం వి మధు



**గరిడేపల్లి : డిసెంబర్ 26 :** రామచంద్రపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం ఫాస్టర్ ఇవాంజెలిస్ట్ వి మధు ఫాల్సన్ ఆధ్వర్యంలో కబడ్డి కోకో కూర్చీ దస్తి మొదలైన వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది . ఇట్టి ఆటల పోటీలలో చిల్డ్రన్స్ ఉత్సాహంగా పాల్గొని గెలుపొందినారు ఆటల పోటీలలో గెలుపొందిన చిన్నారి బాలబాలికలకు క్రిస్మస్ పండుగ ఫాస్టర్ ఇవాంజెలిస్ట్ వి మధు ఫాల్సన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ బహుమతులు గెలుచుకున్న వారిలో జూనియర్స్ బూర్గుల విక్కి మాతంగి ఋషి, చిన్నపంగ మంజిత్, చిన్నపంగ యశ్వంత్, పోలే రామ్ చరణ్, బూర్గుల యశ్వంత్, మాతంగి జ్ఞానేశ్, కుక్కల ఆదిత్య,పోలె ఇందు,నెమ్మాది తులసి,రామ్ బేబీ,బరిగెల వేదాన్స్,బరిగెల రేవాన్స్ , పోలే అమ్ములు, పోలే బిందు చిన్నపంగ సాయి లకు ఫాస్టర్ ఇవాంజెలిస్ట్ వి మధు సినియర్ జర్నలిస్ట్ బరిగెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వడం జరిగింది.

## ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగురవేయాలి
### ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పంగ సైదులు




**గరిడేపల్లి : డిసెంబర్ 26, :**గరిడేపల్లి మండల హెడ్ క్వార్టర్ తో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో ఎర్ర జెండా ఎగరవేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వసంత ఉత్సవాలను ప్రతి గ్రామంలో మండలంలో ఘనంగా నిర్వహిం చాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పంగ సై దులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ భారతదేశంలో 19 25 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఏర్ప డింది 100 సంవత్సరాల వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించడానికి ప్రతి సిపిఐ కార్యకర్త ప్రచారం నిర్వహించాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు మహెూత్సవ ఉద్యమాలు నడిపింది శ్రామికులను సమీకరించి యూనియన్ ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం కోసం 8 గంటల పని దినం కోసం న్యాయ బద్ధమైన వేతనాల కోసం ఉద్యోగ భద్రత కోసం పోరాడింది విద్యార్థి యువజన సంఘాలు ఏర్పాటు చేసి ఉద్యమాలు నిర్వహించి పేదలకు లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు.

## టిబిఈఎస్ఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సూర్యాపేట : డిసెంబర్ 26,:**తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పాతులోతు ధారాసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా డి రఘునాయక్, కోశాధికారిగా గుగులోతు హుస్సేన్ నాయక్ లతో పాటు సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులుగా వాంకుడోత్ వెంకన్న నాయక్ ను ఎన్నుకున్నారు. సంఘం మాజీ అధ్యక్షులు మంగత్య నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నికల అధికారిగా రాములు నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పాతులోతు ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ బంజారా ఉద్యోగులు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం జారీ చేసిన 342 జీవోను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ఈ డబ్ల్యూ ఎస్ ను 10 శాతం కోటాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అన్ని శాఖల్లోని బంజారా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉండాలని కోరారు. అనంతరం తమ నియామకానికి సహకరించిన సంఘం నాయకులు, బంజారా ఉద్యోగులకు నూతన కమిటీ సభ్య లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బాలోజీ నాయక్, డి లాలూ నాయక్, జి మోతిలాల్, బి పాండు, డి తావూరియా, జి.రమేష్, డి రఘుపతి నాయక్, వినోద్, హాసింగ్, రామ్ సింగ్, లావుడ్య చందూలాల్ నాయక్, లింగ నాయక్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల : డిసెంబర్ 26 :**ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలిపారు,ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జాలి,కరుణ,ప్రేమలతో సమాజ మార్పుకు

కృషి చేయాలి ప్రేమ విందు ప్రారంభించిన కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి



**చిలుకూరు : డిసెంబర్ 26,**
: సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం ఆచార్యగూడెం గ్రామంలోని ఆలోచన పౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కల్వరి బెతెస్త మినిస్ట్రీస్, కృపా రక్షణ మినిస్ట్రీస్ సంఘాలకు ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా కోదాడ డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి, చిలుకూరు మండల ఎస్సై సురభి రాంబాబు, విశిష్ట అతిథులుగా ఎస్.వి విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వర రావు, ప్రేమ విందు దాత ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ మొలుగురి రత్నకుమారి నాగరాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం అనన్య సామాన్యమైనదని, ఆయన బోధనలు అనుసరించదగినవని, జాలి, కరుణా, ప్రేమ వంటి అంశాలతో ప్రపంచాన్ని ప్రభావితం చేసినదని, ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలు పాటించాలని, మీ సంఘాల ప్రార్థనలతో దేశము తద్వారా ప్రపంచము శాంతియుతంగా వర్ధిల్లు లాగా ప్రార్ధించాలని, కుల మతా లకతీతంగా జరుపుకోవడం అత్యంత సంతోషకరమని, గ్రామ ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు ఆలోచన ఫౌండేషన్ చేస్తున్న సేవ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు అభినం దనీయమని , వారు ప్రేమ విందును ఏర్పాటు చేయటం అభినందించదగినదని అన్నారు. కా ర్యక్రమ అనంతరం అతిథులను ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అం బటి సైదిరెడ్డి, గట్టు వీరయ్య,బొల్లెపల్లి సైదులు, మైనార్సెట్టి సైదయ్య, సారెడ్డి బిక్షం రెడ్డి, గట్టు లింగయ్య, పారెల్లి పీరయ్య, నెమ్మాది కృష్ణయ్య,బొడ్డిపల్లి పుల్లయ్య, పాస్టర్ రేపల్లె జేమ్స్ ఆనంద్ ప్రియాంక, పాస్టర్ ముసి హనోక్ సంకీర్తన, అక్కినేపల్లి జానకి రామాచారి తాళ్లూరి శ్రీని వాస్, కొవ్వూరి వెంకటేశ్వర్లు,గంటా శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ





**10జనవరి 2025కరీంనగర్ లో రాష్ట్ర డిజేఎఫ్ ఆధ్వర్యంలోజరుగు మహా సభను జయప్రదం చేయండి**

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 26** జర్నలిస్టుల హక్కుల సాధనలో అలుపెరగని పోరాటం చేస్తూ రాష్ట్రంలో అతి పెద్ద పాత్రికేయ సంఘంగా ఉన్న డీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభను జనవరి10.2025 శుక్రవారం నాడు కరీంనగర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర డీజేఎఫ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చనుండటం సంతోషించదగ్గ విషయం. ఈ సభకు ప్రతీ డీజేఎఫ్ సభ్యులు,సంఘ రాష్ట్ర, జిల్లా,మండల నేతలతోపాటు ప్రతీ పాత్రికే యుడు అత్యధిక సంఖ్యలో హాజరై మద్దతు ఇవ్వవల్సిందిగా పేరుపేరునా మనవి. ఈస భను ఉద్దేశించి గురువారంరోజు చెన్నూరు పట్టణంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు మోటపల్కుల వెంకట్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు.కోలశ్రీనివాస్.ఆదేశాలమేరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈకార్యక్రమలో ప్రెస్ క్లబ్ అద్యక్షుడు మాసానిరామేశ్ ప్రధాన కార్యదర్శి తుంగ రమేష్ కార్యదర్శి తగరంవెంకటేష్ సభ్యులు మొహిన్. సాయి తదితరులు పాల్గొన్నారు

## ఐఏఆర్ఐ డైరెక్టర్‌గా తొలిసారిగా తెలుగు వ్యక్తి నియామకం..



**హైదరాబాద్ :** భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్(ఐఏఆర్ఐ) గా డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు నియామకం అయ్యారు. ఐఏఆర్ఐ అధిపతిగా ఎంపికైన తొలి తెలుగు శాస్త్రవేత్త చెరుకుమల్లి శ్రీనివాసరావు కావడం గమనార్హం. ప్రస్తుతం నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న శ్రీనివాసరావు..

## మధ్య తరగతికి బిగ్ రిలీఫ్.. ఆదాయం పన్ను శ్లాబ్‌ల్లో నిర్మలమ్మ మ్యాజిక్.. రూ.15 లక్షల వరకూ నో టాక్స్.. అయితే..?!

**హైదరాబాద్ :**ప్రతి ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెడతారు. గతంలో ఫిబ్రవరి నెల చివరి రోజు సాయంత్రం ప్రవేశ పెడితే, తర్వాత మధ్యాహ్నానికి మార్చేశారు. ఇప్పుడు ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. బడ్జెట్‌లో వేతన జీవుల నుంచి వ్యాపారులు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌ల వరకూ ప్రతి ఒక్కరూ ఆదాయం పన్నులో మార్పులూ చేర్పులూ ఉంటాయా? అన్న కోణంలో చూస్తూ ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక మంత్రి 2025-26 ఆర్థిక సంవత్సరంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే లక్షలాది మంది పన్ను చెల్లింపు దారులకు రిలీఫ్ కల్పించాలని నిర్మలా సీతారామన్ భావిస్తున్నారు. పట్టణాల్లో నివసించే వారికి రూ.15 లక్షల వరకూ పన్ను పరిధి నుంచి మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా మధ్య తరగతి వర్గానికి ఉపశమనం కల్పించడంతోపాటు వస్తు వినియోగ వృద్ధిని ప్రోత్సహించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఇంటి అద్దెలు, పొదుపు పథకాల్లో మదుపునకు పన్ను మినహాయింపును రద్దు చేస్తూ 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకున్న వారికి మాత్రమే ఈ బెనిఫిట్లు లభిస్తాయి.




కొత్త ఆదాయం పన్ను విధానంలో రూ.3-15 లక్షల్లోపు ఆదాయం కల వారిపై 5-20 శాతం మధ్య పన్ను విధిస్తారు. అంత కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం ఆదాయం చెల్లించాల్సి ఉంటుంది. రూ.3 లక్షల ఆదాయం వరకూ పన్ను రాయితీ, రూ.3-7 లక్షల్లోపు ఆదాయం కల వారు ఐదు శాతం, రూ. 7-10 లక్షల్లోపు 10 శాతం, రూ.10-12 లక్షల్లోపు ఆదాయం గల వారు 15 శాతం, రూ.12-15 లక్షల్లోపు ఆదాయం కల వారు 20 శాతం, రూ.15 లక్షలు, అంతకంటే ఎక్కువ ఆదాయం కల వారు 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.భారత పన్ను చెల్లింపు దారులు రెండు వేర్వేరు ఆదాయం పన్ను విధానాల్లో తమకు ఇష్టమైన దాన్ని ఆప్ట్ చేసుకోవచ్చు. వారసత్వంగా వస్తున్న పాత ఆదాయం పన్ను విధానం ద్వారా ఇంటి అద్దెలు, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులు, నేషనల్ సేవింగ్స్ వంటి పొదుపు పథకాల్లో మదుపు, సొంతింటి రుణంపై వడ్డీ చెల్లింపు తదితర అంశాలపై పన్ను మినహాయింపు లభిస్తుంది. 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయం పన్ను విధానంలో తక్కువ పన్ను రేట్లు ఉన్నా ప్రధాన మినహాయింపులకు అనుమతించడం లేదు. పన్ను తగ్గింపుతో చాలా మంది నూతన ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకుంటున్నారు.ఎంత మేరకు ప్రభుత్వం మినహాయింపునిస్తుందన్న సంగతి ఫిబ్రవరి ఒకటో తేదీన బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించిన తర్వాత తెలుస్తుంది. రూ.10 లక్షల ఆదాయంపై 30 శాతం పన్ను వసూలు చేస్తున్నారు.
అధిక ధరలతోపాటు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెంచక పోవడంతో మధ్య తరగతి కుటుంబాలపై భారం పడుతోంది. ఇంటింటి బడ్జెట్లపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో మధ్య తరగతి ప్రజల నుంచి కేంద్రంపై ఒత్తిడి పెరుగుతున్నది.

## ఈ పండ్లను ఎట్టి పరిస్థితిలోనూ పొట్టుతో సహా తినాల్సిందే..

**హైదరాబాద్ :**మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల పండ్లు మనకు సీజనల్‌గా లభిస్తాయి. ఇంకొన్ని మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే సీజన్లలో లభించే పండ్లను తినడంతోపాటు ఏడాది పొడవునా మనకు అందుబాటులో ఉండే పండ్లను సైతం తరచూ తినాల్సి ఉంటుంది. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు లభించడంతోపాటు రోగాలు రాకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. అయితే కొన్ని రకాల పండ్లను కొందరు పొట్టు తీసి తింటుంటారు. కానీ అలా చేయకూడదు. పొట్టు తీయకుండానే తినాలి. దీంతో ఎక్కువ ఫలితం ఉంటుంది. ఇక ఏయే పండ్లను పొట్టుతో తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.జామ పండ్లు..జామ పండ్లలో విటమిన్లు, మినరల్స్ అనేకం ఉంటాయి. ఈ పండ్లను కొందరు పొట్టు తీసి తింటారు. కానీ వీటిని పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. జామ పండ్లను పొట్టుతో తినడం వల్ల ఫైబర్, విటమిన్ సి,



యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి మనల్ని తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షి స్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. అలాగే అంజీర్ పండ్లను కూడా పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. వీటి పొట్టులో ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. అదేవిధంగా యాప్రికాట్స్‌ను కూడా పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. యాప్రికాట్స్ మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో లభిస్తాయి. ఇవి కాకుండా సాధారణ పండ్లు కూడా మనకు అందుబాటులో ఉంటాయి. వీటిని పొట్టుతో సహా తినాలి. దీంతో ఫైబర్, విటమిన్లు ఎ, సి లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.చెర్రీ పండ్లు..వేసవిలో మనకు మామిడి పండ్లు అధికంగా లభిస్తాయి. ఈ సీజన్‌లోనూ మనకు అక్కడక్కడా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. అయితే ఈ పండ్లను కూడా తొక్కతోనే తింటే మంచిది. కార్బైడ్ వేసి పండించిన పండ్లను మనం తొక్కతో తినలేం. కానీ సహజసిద్ధంగా పండిన పండ్లను మాత్రం కచ్చితంగా తొక్కతోనే తినాల్సి ఉంటుంది. మామిడి పండ్ల తొక్కలో అనేక విటమిన్లు, మినరల్స్‌తోపాటు ఫైబర్ ఉంటుంది.

# కొంటాస్ తో ఢీ.. 20 శాతం ఫీజు కోత.. కోహ్లిపై తప్పిన వేటు

దీంతో కోహ్లి పై ఓ మ్యాచ్ నిషేధం పడనుందనే కథనాలు వచ్చాయి.. కానీ, చివరకు ఏం జరిగిందంటే?




ఆటగాళ్ల ప్రవర్తన పరంగా ఇప్పటివరకు కాస్త సాఫీగానే సాగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో బాక్సింగ్ డే టెస్టు సాక్షిగా సంవాదం.. అది కూడా టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట కోహ్లి.. ఆస్ట్రేలియా సంచలనం 19 ఏళ్ల శామ్ కొంటాస్ మధ్య కావడం గమనార్హం. దీంతో కోహ్లి పై ఓ మ్యాచ్ నిషేధం పడనుందనే కథనాలు వచ్చాయి.. కానీ, చివరకు ఏం జరిగిందంటే?బాక్సింగ్ డే టెస్టులో కోహ్లికి-కొంటాస్ కు మధ్య ఇంతకూ ఏం జరిగింది? ఇప్పుడిదే హాట్ టాపిక్.. మెల్‌బోర్న్ టెస్టు ద్వారానే అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేసిన కొంటాస్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. 65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 60 పరుగులు చేశాడు. ప్రపంచ నంబర్ వన్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు హైదరాబాదీ స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ బౌలింగ్ నూ అలవోకగా ఎదుర్కొన్నాడు. బుమ్రా బౌలింగ్‌లో అతడు కొట్టిన సిక్స్ హైలెట్. ఓ దశలో కొంటాస్ ను ఆపేందుకు బౌలర్లు విఫలం అవుతుండడంతో కోహ్లి అసహనానికి గురయ్యాడు. కొంటాస్ ను కవ్వించే ప్రయత్నం చేశాడు.ఇన్నింగ్స్ 10 ఓవర్ తర్వాత ఓ ఎండ్ నుంచి మరో ఎండ్ కు కొంటాస్ వస్తుండగా.. ఎదురువెళ్లిన కోహ్లి భుజంతో ఢీ కొట్టాడు. దీంతో ఇద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. మరో ఓపెనర్ ఖవాజా, అంపైర్లు వచ్చి వారిద్దరికీ సర్దిచెప్పారు.కేవలం 19 ఏళ్ల వయసున్న కుర్రాడి పట్ల కోహ్లి వ్యవహరించిన తీరు చర్చనీయాంశం అయింది. ఐసీసీ నిబంధనల ప్రకారం ఓ ఆటగాడు ఉద్దేశపూర్వకంగా ఢీ కొట్టడం లెవల్ 2 నేరం. దీనికి అతడి ఖాతాలో 3 లేదా 4 డి మెరిట్ పాయింట్స్ జోడిస్తారు. మ్యాచ్ ఫీజులో 50 శాతం లేదా పూర్తి ఫీజును జరిమానాగా విధిస్తారు.24 నెలల్లో నాలుగు డీమెరిట్ పాయింట్స్ చేరితే.. ఓ టెస్టు మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచులు ఆడకుండా నిషేధం విధిస్తారు. కోహ్లి ఎలాగూ టి20ల్లో లేడు. ఇప్పట్లో వన్డేలు లేవు. మరి టెస్టు నిషేధం తప్పదనే అభిప్రాయం వ్యక్తం అయింది. అయితే, అతడి ఖాతాలో ఒక్క డి మెరిట్ పాయింట్ కూడా లేదు. తాజా ఘటనను మ్యాచ్ రిఫరీ తీవ్రంగా పరిగణించి 4 డి మెరిట్ పాయింట్స్ కేటాయిస్తే మాత్రం మ్యాచ్ నిషేధం ఎదురయ్యేది.అయితే, కోహ్లిపై మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా ధించారు. కొంటాస్ ను ఢీకొట్టడాన్ని అతడు అంగీకరించడంతో జరిమానాతో సరిపెట్టారు.ఇక కోహ్లి ఢీకొట్టిన ఘటనపై గురించి సామ్ కొంటాస్ స్పందించాడు. విరాట్ పై ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఇద్దరమూ కాస్త భావోద్వేగానికి గురయ్యామని అన్నాడు.

# అతడికి 38.. ఇతడికి 19.. ప్రపంచ క్రికెట్ లో అరుదైన వింత జోడీ



ఆస్ట్రేలియా క్రికెట్ ను ఎంత ప్రొఫెషనల్ గా ఆడుతుందో అందరికీ తెలిసిందే. అలాంటి కంగారూ జట్టులో ఇప్పుడు ఓ కొత్త కెరటం. %దీఎ: లేలేత కుర్రాళ్లు సీనియర్లతో కలిసి ఆడడంలో ఆశ్చర్యం లేదు.. ఏ క్రీడలో అయినా ఇది సహజమే.. 16 ఏళ్లకే అంతర్జాతీయ కెరీర్ మొదలుపెట్టిన సచిన్ టెండూల్కర్ అప్పటికి తనకంటే రెట్టింపు (32) వయసున్న పాకిస్థాన్ ఆటగాళ్లతో తలపడ్డాడు. కానీ, ఇలాంటి సందర్భాలు అన్నిసార్లూ జరగవు. దశాబ్దానికి ఒకసారో రెండుసార్లో మాత్రమే. ఇప్పుడు అలాంటి సమయమే వచ్చింది. ఆసీస్ క్రికెట్లో సంచలనం.. ఆస్ట్రేలియా క్రికెట్ ను ఎంత ప్రొఫెషనల్ గా ఆడుతుందో అందరికీ తెలిసిందే. అలాంటి కంగారూ జట్టులో ఇప్పుడు ఓ కొత్త కెరటం. రికార్డులతో పని లేకుండా ఆటగాడిలోని సత్తా, ప్రతిభను చూసి అవకాశం ఇచ్చే దేశం ఆస్ట్రేలియా. అలాంటి ఆసీస్ టెస్టు జట్టులోకి వచ్చాడు శామ్ కొంటాస్. ఇతడి వయసు కేవలం 19 ఏళ్ల 84 రోజులే. కానీ, ఇప్పటికే ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు ఎంపికై టీమ్ ఇండియా పై గురువారం నుంచి బాక్సింగ్ డే టెస్టులో ఆడుతున్నాడు. ఇంతకూ కొంటాస్ ఫస్ట్ క్లాస్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. 11 మ్యాచ్ లలో 18 ఇన్నింగ్స్ ఆడి 718 పరుగులు చేశాడు. సగటు 42.23. లిస్ట్ ఏ (దేశవాళీ వన్డే)లో ఒక మ్యాచ్ ఆడి 10 పరుగులు, టి20ల్లో 2 మ్యాచ్ లాడి 56 పరుగులు చేశాడు. ఈ ఏడాది అండర్ 19 ప్రపంచ కప్ లో వెస్టిండీస్ పై సెంచరీ కొట్టాడు. దీంతోనే సెలక్టర్ల కంట్లో పడ్డాడు. ఇతడి మెంటార్ ఎవరో కాదు.. ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ షేన్ వాట్సన్.కొంటాస్ తో ఢీ.. 20 శాతం ఫీజు కోత.. కోహ్లిపై తప్పిన వేటు కెప్టెన్ తర్వాత ఇతడే.. శామ్ కొంటాస్ ప్రతిష్ఠాత్మక బాక్సింగ్ డే టెస్టుతో అంతర్జాతీయ అరంగేట్రం చేస్తే ఘనమైన రికార్డును అందుకోనున్నాడు. అదేమంటే గత 95 ఏళ్లలో ఆస్ట్రేలియా తరపున అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అత్యంత చిన్న వయస్కుడిగా నిలవనున్నాడు. 17 ఏళ్ల 239 రోజుల వయసులో ఇయాన్ క్రెయిన్ ఆస్ట్రేలియా తరపున తొలి మ్యాచ్ ఆడాడు. ఇక ప్రస్తుత కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ 2011లో 18 ఏళ్ల 193 రోజుల వయసులో అరంగేట్రం చేశాడు. కొంటాస్ మాత్రం 18 ఏళ్ల 85 రోజుల వయసులో తొలి మ్యాచ్ ఆడుతున్నాడు. టి20 అండర్-19 ప్రపంచ కప్.. తెలుగమ్మాయిలు ముగ్గురు..కెప్టెన్ ఎవరంటే? రెట్టింపు ఖవాజా.. శామ్ కొంటాస్ తో కలిసి ఓపెనర్ గా దిగనున్న ఉస్మాన్ ఖవాజాది కూడా రికార్డే. ఇతడు ఆస్ట్రేలియాకు ఆడిన తొలి పాకిస్థానీ. ప్రొఫెషనల్ పైలట్ అయిన ఖవాజా.. తర్వాత క్రికెటర్ గా మారాడు. కాగా, ఖవాజా వయసు 38 ఏళ్లు. 1986 డిసెంబరు 18న పుట్టాడు. అంటే మొన్నటికి 38 నిండాయి. సరిగ్గా కొంటాస్ కు రెట్టింపు వయసు. కాగా, వీరిద్దరూ ఓపెనింగ్ చేయడం ద్వారా ఓ ఘనమైన రికార్డును అందుకోనున్నారు. అత్యంత ఎక్కువ వయసు వ్యత్యాసం కలిగిన తొలి ఓపెనింగ్ జోడీగా రికార్డు సృష్టించనున్నారు.

# 'బాక్సింగ్ డే'లో పంచ్ ఎవరిదో?




మెల్‌బోర్న్: వరుణుడి సహకారంతోపాటు లోయరార్డర్ బ్యాటర్లు పోరాటాన్ని ప్రదర్శించడంతో.. గాబా టెస్ట్‌లో భారత జట్టు డ్రాతో గట్టెక్కింది. పింక్ బాల్ మ్యాచ్‌లో ఘోరంగా ఓడిన టీమిండియాకు ఈ ఫలితం ఓదార్పునిచ్చేదే. ఐదు టెస్ట్‌ల సిరీస్ 1-1తో సమంగా నిలిచిన నేపథ్యంలో కొంత ఊపిరి పీల్చుకొన్న రోహిత్ సేన.. తమకు అచ్చొచ్చిన మెల్‌బోర్న్‌లో గురువారం నుంచి జరిగే కీలక నాలుగో, 'బాక్సింగ్ డే' టెస్ట్‌లో ఆస్ట్రేలియాతో అమీతుమీకి సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతోపాటు వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప (డబ్ల్యూటీసీ) ఫైనల్ అవకాశాలు మెరుగవుతాయి. ఒకవేళ ఓడితే డబ్ల్యూటీసీ ఫైనల్ చాన్స్ దాదాపుగా చేజార్చుకొన్నట్టే. టీమిండియా బ్యాటింగ్ ఆందోళనకు గురి చేస్తోంది. ముఖ్యంగా సీనియర్లు రోహిత్, కోహ్లీ వరుస వైఫల్యాలు జట్టును ఇబ్బందుల్లోని నెడుతున్నాయి. ఓపెనర్‌గా రాహుల్‌ను కొనసాగిస్తుండడంతో.. గత రెండు టెస్టుల్లో మిడిలార్డర్‌లో ఆడిన రోహిత్ దారుణంగా విఫలమవుతున్నాడు. పెర్త్‌లో మురిపించిన కోహ్లీ.. ఆ తర్వాతి నాలుగు ఇన్నింగ్స్‌ల్లోనూ పేలవ ప్రదర్శన కనబర్చాడు. ఈ నేపథ్యంలో రోహిత్‌ను మళ్లీ ఓపెనర్‌గా దించి.. రాహుల్‌ను వన్ డౌన్‌లో ఆడించే దిశగా మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే శుభ్‌మన్ గిల్‌ను పక్కనబెట్టి.. ధ్రువ్ జురెల్‌ను తుది జట్టులోకి తీసుకొనే అవకాశం ఉంది. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్‌తోపాటు జడేజా భారీ స్కోర్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మరో స్పిన్నర్ కావాలనుకొంటే ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ స్థానంలో సుందర్‌ను ఆడించొచ్చు. ఎంసీజీలో మెరుగైన రికార్డు ఉన్న కోహ్లీ మెరుపులు మెరిపించాలని అభిమానులు బలంగా కోరుకొంటున్నారు. ఆఫ్ స్టంప్ ఆవల పడిన బంతులను వేటాడి మరీ అవుటవుతున్న విరాట్.. ఆ బలహీనతను అధిగమించేందుకు నెట్స్‌లో తీవ్రంగా సాధన చేశాడు. ఇక, బౌలింగ్ విభాగానికొస్తే బుమ్రాకు మిగతా బౌలర్ల నుంచి తగినంత సహకారం అందడం లేదు. పేస్‌కు సహకరించే పిచ్‌పై సిరాజ్, ఆకాశ్ దీప్ రాణిస్తేనే టీమిండియా విజయావకాశాలు మెరుగుపడతాయి.జట్లు (అంచనా)భారత్: యశస్వీ జైస్వాల్, రోహిత్ శర్మ, రాహుల్, కోహ్లీ, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), గిల్/జురెల్, జడేజా, నితీశ్/సుందర్, ఆకాశ్ దీప్, బుమ్రా, సిరాజ్.ఆస్ట్రేలియా: ఉస్మాన్ ఖవాజా, సామ్ కోన్‌స్టాస్, లబుషేన్, స్మిత్, హెడ్, మార్ష్, క్యారీ (వికెట్ కీపర్), కమిన్స్ (కెప్టెన్), స్టార్క్, లియోన్, బొలాండ్.పిచ్/వాతావరణంమెల్‌బోర్న్ వికెట్ స్వతహాగా పేసర్లకు స్వర్గధామం. పిచ్‌పై పచ్చిక కనిపిస్తుండడంతో ఫాస్ట్ బౌలర్లు చెలరేగే అవకాశం ఉంది. అయితే, గత పర్యటనల్లో రహానె, పుజార సెంచరీలతో జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు. సహజంగా ఇక్కడ టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ చేయడానికే మొగ్గు చూపుతుంది. ప్రస్తుతం వాతావరణం వేడిగా ఉన్నా.. రెండో రోజు చిరుజల్లులు కురిసే చాన్సులున్నాయి. 90 వేల సీటింగ్ సామర్థ్యం కలిగిన మెల్‌బోర్న్‌లో టికెట్లన్నీ అమ్ముడుపోవడంతో.. స్టేడియం మొత్తం సందడి వాతావరణం నెలకొననుంది.ప్రతీకారం కోసం ఆస్ట్రేలియాబ్రేక్ వేయాలని..దశాబ్దకాలంగా బాక్సింగ్ డే టెస్ట్‌లో టీమిండియాపై నెగ్గని ఆస్ట్రేలియా ఈసారి విజయం సాధించాలన్న కసితో ఉంది. అయితే, టాపార్డర్ బ్యాటర్ల వైఫల్యం జట్టును కలవరపెడుతోంది. ఓపెనర్‌గా మెక్‌స్వీని విఫలం కావడంతో అతడి స్థానంలో 19 ఏళ్ల సామ్ కోన్‌స్టాస అరంగేట్రం ఖాయం. మరోవైపు, ఖవాజా, లబుషేన్ ఫామ్‌కోసం తంటాలు పడుతున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్ ఫిట్‌నెస్‌పై ఆందోళన రేగినా.. అతడు అందుబాటులో ఉంటాడని ఆసీస్ మేనేజ్‌మెంట్ ప్రకటించడం ఊరటనిచ్చేదే. బౌలింగ్‌లో కెప్టెన్ కమిన్స్, స్టార్క్, మార్ష్ రాణిస్తున్నారు. గాయపడిన హాజెల్‌వుడ్ స్థానంలో బోలాండ్ జట్టులోకి రానున్నాడు. ఇరుజట్లలోనూ లోపాలున్నా.. వాటిని సరిదిద్దుకొని ఆధిపత్యం ప్రదర్శించాలన్న ప్రయత్నంలో ఉండడంతో మ్యాచ్ రసవత్తరంగా సాగే అవకాశం ఉంది.అశ్విన్‌తో సమంగా సమంగా నిలిచాడు.

# జైస్వాల్‌కు రోహిత్ వార్నింగ్.. గల్లీ క్రికెట్ అనుకుంటున్నావా అంటూ..

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఎప్పుడూ చిల్ మోడ్‌లో ఉంటాడు. ఎంత ఒత్తిడి ఉన్నా కూల్‌గా ఉంటాడు. ఇతర ప్లేయర్ల నుంచి ప్రెజర్‌ను తీసుకొని వాళ్లను స్వేచ్ఛగా ఆడనిస్తాడు. అయితే ఒక్కోసారి మాత్రం అతడు అగ్రెషన్‌ను బయటకు తీస్తాడు. అప్పుడు అవతలి ప్లేయర్లకు దబిడిదిబిడే. ఇవాళ అదే జరిగింది. బాక్సింగ్ డే టెస్ట్ తొలి రోజు రోహిత్ ఆవేశంగా కనిపించాడు. అసలే ఆస్ట్రేలియా ఆటగాళ్లు దూకుడుగా బ్యాటింగ్ చేయడం, వికెట్లు పడకపోవడంతో హిట్‌మ్యాన్ ఫ్రస్ట్రేషన్‌కు గురయ్యాడు. ఈ సమయంలో ఓ తప్పు చేసి అతడికి అడ్డంగా దొరికాడు యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్. దీంతో ఆ కోపాన్ని అతడిపై చూపించాడు భారత సారథి.మెల్‌బోర్న్ టెస్ట్ తొలి రోజు జైస్వాల్ బ్యాటర్‌కు దగ్గరగా ఫీల్డింగ్ చేశాడు. ఫార్వర్డ్ షార్ట్ లెగ్‌లో ఉంటూ ఆసీస్ ఆటగాళ్లను కవ్వించాడు. అయితే బాగానే ఫీల్డింగ్ చేసినా.. ఆ పొజిషన్‌లో అంతగా అనుభవం లేకపోవడంతో కీలక సమయాల్లో తడబడ్డాడు. కొన్నిసార్లు బాల్ తన వైపు రాగానే బాగా ఎత్తుకు ఎగరడం, పక్క నుంచి పోతున్నా జంప్ చేయడం, భయపడటం లాంటివి చేశాడు. దీంతో స్లిప్‌లో ఉన్న రోహిత్ అతడిపై సీరియస్ అయ్యాడు. గల్లీ క్రికెట్ అనుకుంటున్నావా? ఎందుకు అలా ఎగురుతున్నావ్ అంటూ ఫైర్ అయ్యాడు. మళ్లీ ఇలాగే చేస్తే ఊరుకోనంటూ అతడికి వార్నింగ్ ఇచ్చాడు హిట్‌మ్యాన్.లేచావో ఇక అంతే..'ఏమైంది? ఇదేమైనా గల్లీ క్రికెట్ అనుకుంటున్నావా? ఎందుకు పదే పదే ఎగురుతున్నావ్? కూర్చొనే ఉండు. బాల్ దగ్గరకు వచ్చేంత వరకు అదే పొజిషన్‌లో ఉండు. లేచావో ఊరుకోను' అంటూ జైస్వాల్‌కు ఇచ్చిపడేశాడు రోహిత్. దీంతో యంగ్ ప్లేయర్ అతడు చెప్పినట్లే చేశాడు. ఎక్కడ ఫీల్డింగ్ పొజిషన్ మారుస్తాడో అనే భయంతో ఒళ్లు దగ్గర పెట్టుకొని మరింత జాగ్రత్తగా ఫీల్డింగ్ చేశాడు. కాగా, నాలుగో టెస్ట్ తొలి రోజు ఆట ముగిసేసరికి ఆసీస్ 6 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్ (68 నాటౌట్)తో పాటు ప్యాట్ కమిన్స్ (8 నాటౌట్) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రాకు 3 వికెట్లు దక్కాయి. ఆకాశ్‌దీప్, జడేజా చెరో వికెట్ తీశారు.



# జూనియర్ పాంటింగ్‌తో ఫైట్.. కోహ్లీకి షాక్ ఇచ్చిన ఐసీసీ

టీమిండియా సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టైమ్ అస్సలు బాగోలేదు. అతడు ఏం చేసినా కాంట్రవర్సీ అయిపోతోంది. ముందే ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్న ఈ స్టార్ బ్యాటర్.. అనవసరమైన దూకుడుతో కొత్త సమస్యలు తెచ్చుకుంటున్నాడు. చాన్నాళ్లుగా టెస్టుల్లో విఫలమవుతూ వస్తున్న కింగ్.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలోనూ అదే కంటిన్యూ చేస్తున్నాడు. పెర్త్ టెస్ట్‌లో సెంచరీ మినహా ఈ సిరీస్‌లో అతడి బ్యాట్ గర్జించిందే లేదు. ఇలాంటి తరుణంలో ఓ వివాదంలో చిక్కుకున్నాడు కోహ్లీ. దీంతో అతడికి ఐసీసీ గట్టి షాక్ ఇచ్చింది. ఏకంగా మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించింది. అసలు ఏం జరిగింది? కోహ్లీకి ఐసీసీ షాక్ ఇవ్వడం వెనుక కారణాలు ఏంటి? అనేది ఇప్పుడు తెలుసుకుందాం..అనవసరంగా గెలికాడుబాక్సింగ్ డే టెస్ట్‌లో తొలి రోజు ఆస్ట్రేలియా బాగా ఆడింది. తొలి రోజు ఆట ముగిసేసరికి 6 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. కొత్త కుర్రాడు సామ్ కోన్స్టాస్ (60), ఉస్మాన్ ఖవాజా (57)తో పాటు మార్నస్ లబుషేన్ (72), స్టీవ్ స్మిత్ (68 నాటౌట్) క్వాలిటీ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. అయితే అరంగేట్ర బ్యాటర్ కోన్స్టాస్‌తో విరాట్ కోహ్లీ గొడవకు దిగడం మొదటి రోజు ఆటలో చర్చనీయాంశంగా మారింది. వరుస ఫోర్లు, సిక్సులతో జస్‌ప్రీత్ బుమ్రా సహా భారత బౌలర్లు అందర్నీ భయపెడుతున్న కోన్స్టాస్‌ను కోహ్లీ గెలికాడు. గ్లవ్స్ సరిచేసుకుంటున్న అతడ్ని ఢీకొట్టాడు విరాట్. ఆ తర్వాత ఇద్దరూ ఒకర్నొకరు ఏదో కామెంట్ చేసుకుంటూ కనిపించారు.ఐసీసీ మాస్టర్‌స్ట్రోక్కోన్స్టాస్ తప్పు లేకపోయినా కోహ్లీ అతడ్ని ఢీకొట్టడం హాట్ టాపిక్‌గా మారింది. అగ్రెషన్ చూపించడంలో భాగంగా కోహ్లీ ఇలా చేయడం, ఆసీస్‌ను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించడం టాక్టిక్ అనే చెప్పాలి. అయితే దీనిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ సీరియస్ అయింది. కోహ్లీ మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించింది. మొదటి రోజు ఆట ముగిసిన తర్వాత మ్యాచ్ రిఫరీ ఎదుట హాజరైన కోహ్లీ తన తప్పు ఒప్పుకోవడంతో అతడికి 20 శాతం జరిమానా, 1 డీమెరిట్ పాయింట్ వేశారు. అసలే ఫామ్ కోల్పోయి కష్టాల్లో ఉన్న కోహ్లీకి, అటు భారత జట్టుకు ఇది భారీ ఎదురుదెబ్బ అనే చెప్పాలి.



# తగలరాని చోట తగిలిన బంతి.. స్మిత్ రియాక్షన్ వైరల్



బాక్సింగ్ డే టెస్ట్‌లో తొలి రోజు ఇరు జట్లు సమవుజ్జీలుగా నిలిచాయి. తొలి రెండు సెషన్లు ఆసీస్, ఆఖరి సెషన్‌లో భారత్ ఆధిపత్యం చూపించాయి. అయితే ఆట కంటే కూడా మొదటి రోజు గ్రౌండ్‌లో జరిగిన పలు ఘటనలు హైలైట్‌గా నిలిచాయి. కింగ్ విరాట్ కోహ్లీతో జూనియర్ పాంటింగ్ గొడవ, జైస్వాల్‌కు రోహిత్ శర్మ వార్నింగ్ ఇలా పలు ఘటనలు మ్యాచ్‌లో హీటెక్కించాయి. ఆకాశ్‌దీప్ బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్‌కు బంతి తగలడం, అతడి రియాక్షన్ కూడా వైరల్‌గా మారాయి. అసలేం జరిగింది? స్మిత్ రియాక్షన్ ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..భారత బౌలర్లను కాచుకొని..బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మొదట్లో తీవ్రంగా ఇబ్బంది పడిన స్మిత్.. క్రమంగా గాడిన పడ్డాడు. మంచి నాక్స్‌తో తిరిగి ఫామ్‌ను అందుకున్నాడు. దాన్నే బాక్సింగ్ డే టెస్ట్‌లోనూ కంటిన్యూ చేశాడు. ఈ మ్యాచ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 111 బంతుల్లో 68 పరుగులు చేశాడు స్మిత్. తొలి రోజు ముగిసేసరికి అతడు నాటౌట్‌గా నిలిచాడు. సాలిడ్ డిఫెన్స్, మంచి స్ట్రైక్ రొటేషన్‌తో టీమిండియా బౌలర్లను ఇబ్బంది పెట్టాడు స్మిత్. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా తాను మాత్రం ధైర్యంగా నిలబడ్డాడు. దీంతో అతడ్ని టార్గెట్ చేసుకొని భారత బౌలర్లు నిప్పులు చెరిగే బంతులు వేశారు. ఇదే క్రమంలో ఆకాశ్‌దీప్ వేసిన ఓ డెలివరీ స్మిత్‌కు తగలరాని చోట తగిలింది.నొప్పితో తల్లడిల్లాడుగుడ్ లెంగ్త్‌లో పడిన బంతి ఇన్ స్వింగ్ అయింది. పడిన చోటు నుంచి లోపలకు దూసుకొచ్చిన బంతిని డిఫెన్స్ చేయబోయి విఫలమయ్యాడు స్మిత్. అతడి బ్యాట్ అంచును దాటుకొని వెళ్లిన బంతి.. తగలరాని చోట తగిలింది. దీంతో ఆసీస్ బ్యాటర్ కాసేపు నొప్పితో తల్లడిల్లాడు. అయితే తక్కువ సమయంలోనే దాని నుంచి కోలుకున్న స్మిత్.. ఆకాశ్‌దీప్‌ను మెచ్చుకున్నాడు. అద్భుతమైన బంతి వేశావంటూ అతడ్ని ప్రశంసించాడు. నొప్పిని తట్టుకుంటూనే.. సూపర్ బాల్ అంటూ కామెంట్ చేశాడు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ముఖేశ్ మామయ్యా సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు.. జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టి ప్రీ వెడ్డింగ్ వీడియో చూశారా..?

జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల



పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు.నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

# ఎల్లమ్మలో నాయికగా? సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది



సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారుదర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది.ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

## అర్జున్ సర్కార్ యాక్షన్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంచైజీలో వస్తున్న మూడో చిత్రమిది



నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంచైజీలో వస్తున్న మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధిశెట్టి కథానాయిక. ప్రస్తుతం కశ్మీర్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నాని.. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.ఇందులో నాని ట్కస్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. కశ్మీర్ షెడ్యూల్‌లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నామని, ఇవి సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, దర్శకత్వం: శైలేష్ కొలను.

# ఈ ఏడాది కన్నుమూసిన భారతీయ సినీ ప్రముఖులు వీళ్లే.!

సంవత్సరం భారతీయ సినీ ఇండస్ట్రీలో పలు విషాదాలు నింపిన విషయం తెలిసిందే. సంగీత దిగ్గజం జాకీర్ హుస్సేన్‌తో పాటు, ప్రజా గాయకుడు గద్దర్, దిగ్గజ దర్శకుడు శ్యామ్ బెనెగల్ వంటి ప్రముఖులు కాలం చేశారు. అయితే ఈ ఏడాది మరణించిన సినీ ప్రముఖులు ఎవరెవరో అనేది ఒకసారి చూసుకుంటే.!దిగ్గజ దర్శకుడు శ్యామ్ బెనెగల్ కూడా.. ఈ ఏడాది మరణించిన ప్రముఖులలో ఒకడు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ డిసెంబర్ 23న సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు.1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి.ఈనాడు సంస్థల అధినేత, మీడియా మొగల్ రామోజీరావు మరణించారు. జూన్ 07న రాత్రి రామోజీ రావు అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు



తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున జూన్ 08న 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు.1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు.ప్రపంచ ప్రఖ్యాత తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73) ఈ నెలలోనే కన్నుమూశారు. హృద్రోగ సంబంధ సమస్యలతో రెండు వారాలుగా ఆయన అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. అయితే డిసెంబర్ 15న అతడి పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చగా తుదిశ్వాస విడిచాడు. భారత శాస్త్రీయ సంగీతంలో జాకీర్ తనదైన ముద్ర వేశారు. తండ్రి వద్దనే సంగీతాన్ని అభ్యసించి ఏడేండ్ల వయసులోనే ఆయన కచేరీలలో తబలా వాయించే వారు. ముంబైలో గ్రాడ్యుయేషన్, జాకీర్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టోరల్ డిగ్రీని పూర్తి చేశారు.ఆరు దశాబ్దాల సంగీత ప్రస్థానంలో హుస్సేన్ ప్రతిష్టాత్మకమైన ఐదు గ్రామీ అవార్డులు గెల్చుకున్నారు.

# బెనిఫిట్ షోస్, టికెట్ రేట్ల పెంపు అనేది చిన్న అంశం.. ఇది కాకుండా సీఎం ఇంకా ఏం చెప్పారంటే : దిల్ రాజు



టాలీవుడ్ సినీ ప్రముఖులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అనంతరం ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ భేటీ జరిగినట్లు ఆయన తెలిపాడు. హైదరాబాద్‌ను ఇంటర్‌నేషనల్ ఫిలిం హబ్‌గా మార్చడానికి కృషి చేస్తాం. తెలంగాణ సామాజిక కార్యక్రామల్లో ఫిలిం ఇండస్ట్రీ నుంచి సహకారం ఉండాలని ప్రభుత్వం కోరింది. డ్రగ్స్, గంజాయి లాంటి అవగాహన కార్యక్రమాల్లో ఇకనుంచి నటీనటులు పాల్గొంటారు. బెనిఫిట్ షో, టికెట్ల రేట్ల పెంపు అంశం అనేది చాలా చిన్న విషయం. ఆ రెండింటికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. కొన్ని ఘటనల వలన ప్రభుత్వానికి సినీ పరిశ్రమకు గ్యాప్ వచ్చినట్లు ప్రచారం జరిగింది అది నిజం కాదు. టాలీవుడ్ అభివృద్ధిపై 15 రోజుల్లో నివేదిక ఇస్తాం అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# సందీప్ రెడ్డి వంగా పేరొచ్చిన ప్రతీసారి బాబీడియోల్ ఎమోషనల్ అయ్యేవాడు.. యానిమల్ విలన్ కష్టాలు చెప్పిన డైరెక్టర్ బాబీ



సినీ ఇండస్ట్రీ అంటే బయటకు కనిపించే రంగుల ప్రపంచం.. నటీనటులు సిల్వర్‌స్క్రీన్‌పై ఎంత కలర్‌ఫుల్‌గా కనిపించినా.. ఆఫ్ స్క్రీన్‌లో పడే కష్టాలు ఎప్పుడో కానీ అంతగా ప్రేక్షకులకు తెలియవు. నటనకు ఆస్కారమున్న ఒక్క సరైన పాత్ర పడితే చాలు ఆ యాక్టర్ కెరీర్‌కు బూస్ట్ ఇచ్చినట్టే. ఎన్నో ఇబ్బందుల మధ్య అలాంటి అరుదైన అవకాశం అందుకున్నాడు బాలీవుడ్ స్టార్ యాక్టర్ బాబీ డియోల్ సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో వచ్చిన యానిమల్‌లో బాబీ డియోల్ పోషించిన అబ్రార్ హాక్ పాత్రకు ఏ రేంజ్‌లో క్రేజ్ వచ్చిందో తెలిసిందే. అయితే ఈ రోల్‌లో నటించే ఆఫర్ వచ్చే ముందు బాబీడియోల్ తరచూ తన ఫొటోలను బాలీవుడ్ కాస్టింగ్ ఏజెంట్స్, నిర్మాతలకు పంపించేవాడట. అయినా కానీ ఎలాంటి అవకాశం రాలేదని డాకు మహారాజ్ డైరెక్టర్ బాబీచెప్పాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్ కీ రోల్ చేస్తున్నాడని తెలిసిందే. తాజాగా ఓ చిట్ చాట్‌లో డైరెక్టర్ బాబీ ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు.బాబీడియోల్ కుటుంబం అతని కష్టతర పరిస్థితులను చూసినప్పుడు ఆయన తరచుగా భావోద్వేగానికి గురయ్యేవాడన్నాడు డైరెక్టర్ బాబీ. బాబీడియోల్‌కు యానిమల్ సినిమా పాత్రను ఆఫర్ చేయడం ఆయన కెరీర్‌ను నిలబెట్టిందని.

# నాకు సీఎం ఆఫర్ వచ్చింది.. తిరస్కరించా : సోను సూద్



బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోను సూద్ కరోనా కష్టకాలంలో తన పెద్ద మనసు చాటుకున్న విషయం తెలిసిందే. ఎంతో మందికి తనవంతు సాయం చేసి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆ సమయంలో నెటిజన్లు సైతం సోనూని దేవుడిలా ట్రీట్ చేశారు. ఈ క్రమంలో సోను సూద్ రాజకీ యాల్లోకి ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం కూడా జరిగింది. ఆ ప్రచా రంపై సోను సూద్ తాజాగా స్పందించారు.మూవీ ప్రొమో షన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోను సూద్ మా ట్లాడుతూ.. కొవిడ్ సమయంలో ప్రజలకు సాయం చేసినందుకు గానూ తనకు సీఎం డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అయ్యే అవకాశాలు వచ్చాయని తెలిపారు. అయితే, ఆ అభ్యర్థనలను తాను సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పుకొ చ్చారు. 'నాకు సీఎం ఆఫర్ వచ్చింది. నేను నిరాకరించడంతో డిప్యూటీ సీఎంని చేస్తానని చెప్పారు. జాతీయ నాయకులు నాకు రాజ్యసభ సీటు కూడా ఆఫర్ చేశారు. అయితే, ఆ ఆఫర్లను నేను తిరస్కరించాను. స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. అందుకే రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నా' అని ఈ రియల్ హీరో తెలిపారు.ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి చేశారు.

# నేను నిర్దోషిగా బయటకొస్తాను : జానీ మాస్టర్



లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై జానీ మాస్టర్ క్లారిటీ ఇచ్చాడు.మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధం. న్యాయస్థానంపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో న్యాయం ఉంది కాబట్టే ఈరోజు ఇలా నేను బయటకు వచ్చి నా పని నేను చేసుకుంటున్నాను అని పేర్కొన్నారు. నా మనసుకు తెలుసు ఏం జరిగిందని.. ఆ దేవుడికి తెలుసు. నా విషయంలో తీర్పును న్యాయం స్థానం నిర్ణయిస్తుంది. న్యాయస్థానం నుంచి నేను నిర్దోషిగా బయటికి వస్తాను. ఆరోజు అందరి ముందుకు వచ్చి మాట్లాడుతాను. నేను ఇప్పుడు నిందితుడిని మాత్రమే. నాకు తెలిసింది ఒక్కటే విద్య. డాన్స్‌తో మిమల్ని ఎంటర్‌టైన్ చేయడం. మీ అందరి దీవెనల వల్లనే నేను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నాను.. మీ అందరిని అలరించడానికి కష్టపడతాను.. మీ ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861